సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
08 గురువారం ఆగస్టు 2024 పేజీలు 08

# జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ర్యాలీ

**ఒకల్ ఫర్ లోకల్" అనే నినాదంతో ప్రజలందరూ చేనేత ఉత్పత్తులను ప్రోత్సహించాలి**
**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**




రాయచోటి, మేజర్‌న్యూస్: జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత పై అవగాహన కల్పించేందుకు అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, మరియు సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ జెండా ఊపి ప్రారంభించారు. కలెక్టరేట్ నుంచి సాయి ఇంజనీరింగ్ కళాశాల, అక్కడ నుంచి తిరిగి కలెక్టరేట్ వరకు ఈ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ "ఒకల్ ఫర్ లోకల్" 8లో

# ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను ధరించి అభివృద్ధికి పాటుపడాలి

**ప్రతి ఉద్యోగి సోమవారం చేనేత వస్త్రాలను ధరించాలి**
**జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి**



కడప కలెక్టరేట్, మేజర్ న్యూస్: ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను ధరించి చేనేత అభివృద్ధికి పాటుపడాలని, ప్రతి ఉద్యోగి ప్రతి సోమవారం చేనేత వస్త్రాలను ధరించాలని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి అన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీటింగ్ హాల్ నందు జిల్లా చేనేత జౌళీ శాఖ ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవం ఘనంగా జరిగింది. తొలుత జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్ర మాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి మాట్లాడుతూ ఈ ప్రభుత్వం చేనేతల ప్రభుత్వమని చేనేతలను ప్రోత్సహించి వారిని ఉన్నత స్థితికి తీసుకొని రావడమే ధ్యేయంగా ముందుకెళ్తామన్నారు. ప్రొద్దుటూ రులో తయారయ్యే డూపియానా సిల్క్ వస్త్రం మాధవరం లో తయారయ్యే పట్టు చీరల కు మరింత ప్రచారం కల్పించి ప్రాధాన్యతను ఇస్తామన్నారు. తనకు చేనేత రంగ అభివృద్ధికి తగు సలహాలు సూచనలు ఇస్తే చేనేత రంగానికి చేయూతనిస్తామని చెప్పారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తరఫున 300 మందికి మూడు కోట్ల రూపాయలను చేనేత కళాకారులకు వీవర్స్ ముద్ర రుణ వితరణ మెగా చెక్కును అందించడం అభినందనీయమని ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ లక్ష్మి తులసికి అభినందనలు తెలిపారు.జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ మాట్లాడుతూ జిల్లాస్థాయిలో జాతీయ చేనేత దినోత్సవం జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని చేనేత కళాకారులకు అభినందనలు తెలుపుతూ చేనేత అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలను 7లో

# వర్షపు నీరు నిల్వ లేకుండా చూడాలి

**కమిషనర్ రాజేష్ చంద్రం**



కడప కార్పొరేషన్ మేజర్ న్యూస్: కడప నగరంలో ఎక్కడ వర్షపు నిల్వ లేకుండా చూడాలని అదనపు కమిషనర్ రాజేష్ చంద్రం అధికారులకు సూచించారు. మధ్యాహ్న విసిట్లో భాగంగా ఆర్టీసీ బస్టాండ్ రోడ్ మరియు అంబేద్కర్ సర్కిల్ ప్రాంతాలను ఇంజనీరింగ్ విభాగ అధికారులు మరియు మలేరియా విభాగ అధికారులతో కలిసి పరిశీలించారు. కోటిరెడ్డి సర్కిల్ వద్ద నుండి ఆర్టీసీ బస్టాండు వెళ్ళు మార్గమునందు నీరు నిలువ ఉండడం గమనించిన కమిషనర్ గారు తక్షణమే ఇంజనీరింగ్ బాగా అధికారులను మరియు సానిటేషన్ విభాగ అధికారులతో కలిసి పరిశీలిస్తూ ఆ యొక్క నీటిని సజావుగా వెళ్ళుటకు జెసిబి ద్వారా తగిన చర్యలు తీసుకోవాలని నీరు నిలువ ఉండకుండా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులకు ఆదేశిస్తూ వర్షపు నీరు నిలవకుండా కఠిన చర్యలు తీసుకోవలసినదిగా ఇంజనీరింగ్ విభాగ అధికారులకు ఆదేశించారు. ఆ మార్గంనందు ట్రాఫిక్ ఎక్కువగా ఉండడం ప్రజలు ఎక్కువగా తిరగడం వలన వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ విభాగ అధికారులకు ఆదేశించారు. ఆర్టీసీ బస్టాండ్ వద్ద నుండి వచ్చు మురికి నీరు లేదా వర్షపు నీరుని సజావుగా వేలుటకు సిల్క్ ని తక్షణమే తొలిగించే విధంగా చర్యలు చేపట్టవలసినదిగా 8లో

# పెద్దాసుపత్రిలో ప్రైవేటు వ్యక్తులచే మందుల పంపిణీ



**పెద్దాసుపత్రిలో ప్రైవేటు వ్యక్తులచే మందుల పంపిణీ**
**జీతం ఎలా ఇస్తున్నారు? ఏ నిధుల నుంచి ఇస్తున్నారు?**
**ట్రైనీ నర్సులు మందుల పంపిణీకి అర్హులా?**
**మందులు తికమక అయితే ఏంటి పరిస్థితి?**
**సెలవుల్లో ఇరువురు ఫార్మసిస్టులు - ఖాళీగా గ్రేడ్-1 ఫార్మసిస్ట్ పోస్ట్**

రాయచోటి, మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా రాయచోటి 100 పడకల ఆసుపత్రిలో గ్రేడ్ -2 కింద ముగ్గురు ఫార్మాసిస్టులు పనిచేస్తున్నారు. అదే విధంగా గ్రేడ్ %-%1 ఫార్మాసిస్టు పోస్టు ఖాళీగా ఉన్నది. వారిలో గత ఆరు నెలల నుంచి సుమాంజలి అనే ఫార్మాసిస్టు మెడికల్ సెలవుల్లో ఉన్నారు. మరో ఫార్మాసిస్టు రుకీయ డిప్యూటేషన్ పై పులివెందులకు వెళ్లినారు. ప్రస్తుతం సుబ్బమ్మ అనే ఫార్మాసిస్టు ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్నారు. మరో సూపర్వైజర్ ఫార్మాసిస్టు ఉమా పనిచేస్తున్నారు. ఈ పెద్దాసుపత్రిలో ఉన్న ఫార్మాసిస్టులు మందులు వంపిణీ చేయకుండా ప్రైవేట్ ఫార్మాసిస్టు రాఘవ రెడ్డిచే మందులు పంపిణీ చేయిస్తున్నారు. ఈ ఫార్మాసిస్టును కొంత మంది ప్రభుత్వ వైద్యులు నియమించినట్లు సమాచారం. మరో పక్క ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రైవేట్ ఫార్మాసిస్టును ఏ విధంగా నియమిస్తారని పలువురు ప్రశ్నిస్తున్నారు. మందుల పంపిణీ బ్లాక్ లో ఈ ఫార్మాసిస్టు దే హవా. మందులు అన్ని ఇతని కంట్రోల్లో ఉన్నట్లు సమాచారం. అంతే కాకుండా వివిధ నర్సింగ్ కళాశాల నుంచి ట్రైనీ నర్సింగ్ విద్యార్థినీలు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి శిక్షణ తీసుకుంటూ ఉంటారు. ఈ ట్రైనింగ్ నర్సింగ్ విద్యార్థినీలు ప్రభుత్వ అసుపత్రిలోని హెడ్ నర్సుల సముక్షంలో వివిధ వార్డులలో శిక్షణ తీసుకోవాలి. అలా కాకుండా ఈ ట్రైనింగ్ విద్యార్థినీలచే మందుల పంపిణీ చేయిస్తున్నారు. తెలియని ట్రైని నర్సింగ్ విద్యార్థినీలచే మందులు పంపిణీ చేస్తే ఎలా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంలో ఆసుపత్రి సూపరింటిండెంట్ ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో వారికే తెలియాలి. ఒక వేళ వైద్యులు ఒక మందు రాస్తే తెలియని ట్రైనీ విద్యార్థినీలు మరో మందులు ఇస్తే రోగుల పరిస్థితి ఎమవుతుందని ఒక్కసారి సూపరింటిండెంట్ ఆలోచన చేయాల్సిన పరిస్థితి.

**ప్రైవేట్ ఫార్మాసిస్టు రాఘవ రెడ్డికి జీతం ఎలా ఇస్తున్నారు...**

ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో పనిచేసే వారికి జీతం ఇవ్వాల్సి ఉంటుంది. కానీ ప్రభుత్వ సంస్థల్లో ప్రైవేట్ వ్యక్తులు పనిచేస్తే వారికి జీతం ఎవ్వరు ఇవ్వాలి? అలా ఇస్తే ఏ నిధుల నుంచి ఇస్తున్నారు? ఎన్ని తప్పుడు బిల్లులు పెడితే వారికి జీతం సరిపోతుంది? ఇది ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధం కాదా? అలాంటి సంఘటన రాయచోటి 100 పడకల ఆసుపత్రిలో చోటు చేసుకుంది. పెద్దాసుపత్రిలో నిబంధనలకు విరుద్ధంగా ఓ ప్రైవేట్ ఫార్మాసిస్టు రాఘవ రెడ్డిని నియమించి మందులు పంపిణీ చేయిస్తున్నారు. ఆ ఫార్మాసిస్టు ప్రభుత్వ ఉద్యోగి కాదు. అతనికి జీతం ఏ విధంగా ఇస్తున్నారని ప్రశ్నలు వినవస్తున్నాయి. ఏ నిధులు మళ్లించి జీతం ఇస్తున్నారో సూపరింటిండెంట్ కు తెలియాలి. ఒక వేళ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు చందాలు వేసుకుని ఇస్తున్నారో తెలియదు. అయితే కొంత మంది వైద్యుల స్వలాభం కోసం ఇతను పనిచేస్తున్నారా అనే ప్రశ్నలు కో కొల్లలుగా ఉన్నాయి. వీటి అన్నింటికి సూపరింటిండెంట్ సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని మేధావులు అంటున్నారు.

**చిన్న సమస్యతో మూలనపడ్డ ప్రసూతి విభాగం వార్డు...**

రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రి 50 వడకలుగా ఉన్న సమయంలో ప్రసూతి విభాగం వార్డును ఏర్పాటు చేశారు. ఆ వార్డులో మూడు గదులను నిర్మించారు. ఒక గది చిన్న పిల్లలకు సంబంధించినది. మిగతా రెండు గదులలో ప్రసవించిన మహిళలను ఉంచేవారు. ఈ ప్రసూతి వార్డు కొన్ని సంవత్సరాలు వినియోగంలో ఉన్నది. కానీ ప్రస్తుతం మూత పడిన పరిస్థితులు ఏర్పడ్డాయి. అనంతరం 100 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ అయిన తర్వాత ముందు ఉన్న వార్డు పై బాగాన మరో వార్డును కొత్తగా నిర్మించారు. అందులో కూడా మూడు గదులను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఈ వార్డు కూడా వినియోగంలో లేదు. వీటి అన్నింటికి కారణం డ్రైనేజి సమస్య. డ్రైనేజి పైపుల్లో చెత్త అడ్డు పడటం వల్ల మరుగు నీరు వెళ్లలేదు కాబట్టి వార్డును మూసివేసినారు. గత వారంలో ఆసుపత్రి సూపరింటిండెంట్ డేవిడ్ సుకుమార్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఆసుపత్రిలో వైద్యుల ఆర్థిక సహకారంతో తాగునీటిని ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగింది. ప్రస్తుతం అదే వైద్యుల ఆర్థిక సహకారంతో డ్రైనేజి పైపుల్లో అడ్డుపడిన చెత్తను ప్రైవేటు వ్యక్తులను పిలిపించి శుభ్రం చేయించి ప్రసూతి వార్డును మళ్లీ వినియోగంలోకి తెచ్చి ఆసుపత్రి అభివృద్ధికి పాటు పడాలని ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా మండల్ డే

## బద్వేలులో బి.పి మండల్ విగ్రహం ఏర్పాటు



గోపవరం మండలం మేజర్ న్యూస్ స్థానిక పూలే సర్కిల్ వద్ద "బి.పి మండల్ ఆశయ సాధన సమితి", బిసి భవన సాధన సమితి లో ఆధ్వ ర్యంలో "మండల్ డే"ని ఘనంగా నిర్వహించారు మండల్ ఆశయ సాధన సమితి కన్వీనర్ కావేటిరమేష్ యాదవ్, బి.సి భవన సాధన సమితి బాల చెన్న య్య, బిసి గురు మూర్తి,తంగా బాలరాజు యాదవ్ మాట్లాబడుతూ 1990, ఆగస్టు 7న వీపీసింగ్ ప్రభుత్వం మండల్ కమిషన్ చేసిన 40 సూచనల్లో ఒక సూచనను పాక్షికంగా అమలు చేస్తూ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో బీసీలకు 27 శాతం రిజర్వేషన్ల అమలును ప్రకటించింది. కేసీ యాదవ్ తన ఇండియాన్ అన్ ఈక్వల్ సిటిజెన్స్ అనే పుస్తకంలో ఇలా రాసారు.. భారత దేశానికి స్వాతంత్ర్య ప్రకటన జరిగిన 1947, ఆగస్టు 15, భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన 1950, జనవరి 26 వంటి గొప్ప సంఘటనల తర్వాత భారత దేశ చరిత్రలో చోటు చేసుకున్న మూడవ అతి గొప్ప సంఘటన ఇది. 1990 ఆగస్టు 7న జరిగిన చారిత్రక ప్రకటన గుర్తుగా ఈ దేశ బీసీలు మండల్ కమిషన్ నివేదించిన మిగతా 39 సిఫార్సుల అమలు కోసం డిమాండ్ చేస్తూ "ఆగస్టు 7ను మండల్ డే" (బీసీల రాజ్యాంగపరమైన హక్కుల సాధన దినం)గా జరుపుకుంటున్నారు. కార్యక్రమంలో నరసింహులు, రమణయ్య, రామసుబ్బయ్య, ఎం.బి.కెసాగర్, బ్రహ్మయ్య, రామయ్య, మల్లికార్జున పాల్గొన్నారు

# యోగివేమన విద్యార్థులు యూసిఐఎల్ సందర్శన



వేముల మేజర్ న్యూస్ యోగి వేమన విశ్వవిద్యాలయ విద్యార్థులు వేముల మండలంలోని తుమ్మల పల్లి యూసిఐఎల్ వద్ద యురేనియం మైన్ మిల్లును సందర్శించారు. ఈ కార్యక్రమంలో భాగం గా బుధవారం కడపలోని యోగి వేమన విశ్వవిద్యాలయంలోని జియాలజీ విభాగానికి చెందిన విద్యార్థులు అధ్యాపకులు యూసిఐఎల్ తుమ్మలపల్లె యూనిట్‌లోని యురేనియం ఖనిజ ప్రాసెసింగ్ సౌకర్యాలను సందర్శించారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ 2024లో 70 ఏళ్లు పూర్తి చేసుకుంది. ప్లాటినం జూబ్లీని గ్రాండ్‌గా జరుపుకోవడానికి యూసిఐఎల్ ఫ్లాగ్‌షిప్ కింద అనేక ఈవెంట్‌లు నిర్వహించ బడుతున్నాయి. సుమన్ సర్కార్, డిజిఎం (మిల్లు) విభాగాధిపతి విద్యార్థు లకు స్వాగతం పలికి, కడపలోని యోగి వేమన విశ్వవిద్యాలయం ప్రతినిధులకు జ్ఞాపికను అందజేశారు. యూనివర్శిటీ ప్రొఫె సర్లు కూడా విజయవంతమైన సందర్శన కోసం గొప్ప ఏర్పాట్లు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కె.నాగరాజు, ఎల్.రాజేష్ అతని బృందం విద్యార్థులందరికీ మెమెంటో బ్రోచర్లు అందించారు. తుమ్మలపల్లెలో అల్కాలీ లీచింగ్ ఆధారిత తక్కువ గ్రేడ్ యురేనియం ఖనిజం ప్రాసెసింగ్ కోసం అధునాతన సాంకేతిక పురోగతిని చూసి విద్యార్థులు ప్రొఫెసర్లు చాలా ఆశ్చర్య పోయారు. ప్రొ.కె.రఘుబాబు, వి.సునీత, మోహన్ రెడ్డి, వాసుదేవ్ రెడ్డి, ఎల్.కోటేశ్వర రావు, భద్రదాస్, ఎన్.జయరాజు, ఎస్.శ్రీనివాస గౌడ్, ఆర్.సిద్ది రాజు, ఎం.ప్రమోద్ కుమార్, కార్యక్రమంలో శశికుమార్ నాయక్ పాల్గొన్నారు.

# సీజన్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

## వైద్యాధికారి బాలాజీ



పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ పులివెందుల మండలం నల్లపురెడ్డిపల్లి పీహెచ్సీ పరిధిలోని ఈ .కొత్త పల్లి సచివాలయంలో క్రింద గల మోట్నూతల పల్లి గ్రామములో డెంగ్యూ కేసు నమోదు కావడంతో వైద్యాధికారి బాలాజీ వారి సిబ్బంది ఆ గ్రామమును సందర్శించి ముందుగా లార్వా సర్వే నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాల్లో భాగంగా తదుపరి గ్రామం అంతయూ తిరిగి ప్రజలకు దోమల పెరుగుదల, నియంత్రణ, సీజ నల్ వ్యాధులు పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించడం అయినది. కార్యక్రమంలో డాక్టర్ బాలాజీ, సతీష్ కుమార్, జగదీష్, శైలాబీ, సీబారాణి, రమాదేవి,రాజాబి పాల్గొనడం అయినది.

# గండి దేవస్థానం చైర్మన్‌గా కల్లూరు వెంకటస్వామి



చక్రాయపేట మేజర్ న్యూస్ చక్రాయపేట మండలం ఇడుపుల పాయకు చెందిన కల్లూరు వెంకట స్వామిని గండి దేవస్థానం చైర్మన్‌గా నియమించడం జరిగింది. పార్టీకి ఎనలేని కృషిచేసిన పిపి చంద్రాయుడుని వెంకటస్వామి తదుపరి చైర్మన్‌గా ఎన్నుకునేందుకు బీటెక్ రవి ఆయనకు మాట ఇవ్వడం జరిగినది. వీరిద్దరిని మండల పరిశీలకుడు అజ్జుగట్టు రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో బీటెక్ రవి ఆదేశాను సారం ప్రకటించడం జరిగింది. వేంపల్లి వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్‌గా పాలెగాని వెంకట రమణని చైర్మెన్‌గా వేంపల్లి మండల పరిశీలకుడు అజ్జుగట్టు రఘునాథరెడ్డి అధికారికంగా బీటెక్ రవి ఆదేశానుసారం ప్రకటించడం జరిగింది. పార్టీకి వీరు చేసిన సేవలు గుర్తించి పార్టీ అధిష్టానం వీరికి ఈ పదవులు ఇవ్వడం జరిగినది. పార్టీ కోసం కష్టపడాలని వీరికి సూచిస్తూ దేవా లయ అభివృద్ధి కోసం పాటుపడాలని చెప్పారు. పార్టీ కోసం పనిచేసే వారి సేవలను గుర్తిస్తామని చెప్పారు.

# నైపుణ్యం, ఉపాధి అవకాశాలు పెంచేందుకు కృషి

## పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ రెడ్డి



వేంపల్లె మేజర్ న్యూస్: విద్యార్థులకు నైపుణ్యంతో పాటు వారికి ఉపాధి అవకాశాలు పెంచేందుకు కృషి చేస్తున్నట్లు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ రెడ్డి అన్నారు. ఈనెల ఆగస్టు 19 నుంచి సాలిడ్ ఎడ్జ్, సిఎన్సి మెషినింగ్, రెవిట్ ఆర్కిటెక్చర్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ఎలెక్ట్రికల్ క్యాడ్, పిఎల్సి ప్రోగ్రామింగ్ కోర్సులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు సంబంధిత గూగుల్ ఫార్మ్ ద్వారా నమోదు చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు కళాశాల కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

# ట్రిపుల్ ఐటీలో విద్యార్థిని ఆత్మహత్య బాధకరం

## డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె మేజర్ న్యూస్: ఆర్జియూకేటీ పరిధిలోని ఇడుపుల పాయ ట్రిపుల్ ఐటీలో మంగళ వారం జమేషి ఖురేసి విధ్యార్థిని ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. ఒంగోలు ట్రిపుల్ ఐటీకి సంబంధించి రెండవ సంవత్సరం చదువు తున్న చీరాలకు చెందిన జమేషి ఖురేసి అనే విధ్యార్థిని మంగళ వారం రాత్రి బాత్రూమ్‌లో ఉరివేసుకుని చనిపోయింది. బుధవారం స్థానిక ప్రభుత్వ ఆసు పత్రిలో పోస్టు మార్టం నిమిత్తం ఉంచిన మృతదేహాన్ని చూసి, విధ్యార్థిని తల్లిని ఆయన పరా మర్శించారు. తులసిరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతా ల్లోని ప్రతిభావం తులైన విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన సాంకేతిక విద్యను అందించాలన్న గొప్ప ఆశయంతో 2008లో కాంగ్రెస్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ట్రిపుల్ ఐటీలను ఏర్పాటు చేశారన్నారు. ఇక్కడ చదువుతున్న విద్యార్థులందరూ ప్రతిభావంతులని, గ్రామీణ ప్రాంతాల కు చెందిన పేద విద్యార్థులని అన్నారు. అలాంటి వారి జీవితాలు అర్థాం తరంగా ముగియడం బాధాకరమన్నారు. వీళ్లందరు టీనేజ్ వయసు కలిగిన పిల్లలని, ఆ వయసులో చాలా సున్నితంగా ఉంటారన్నారు. ట్రిపుల్ ఐటీ అధికారులు, కళాశాలల యాజమాన్యం, ఫ్యాకల్టీ, పెద్దవాళ్లు చాలా జాగ్రత్తతో వాళ్లతో ప్రవర్తించాలని సూచించారు. ఇలాంటివి పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసు కోవాలని తులసిరెడ్డి అన్నారు. కాంగ్రెస్ నాయకులు సుబ్రమణ్యం, ఉత్తన్న, సుబ్బ రాయుడు, వెంకటేష్ ఉన్నారు.

# అంతర్జాతీయ వాలీబాల్ జట్టుకు ఎంపికైన నరసింహారావు

## అభినందించిన ఎమ్మెల్సీ



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ కడప జిల్లా కాశినాయన మండలం వరికుంట్ల గ్రామపంచా యతీ లోని నాయనపల్లె గ్రామానికి చెందిన తలారి నరసింహారావు జాతీయస్థాయి వాలీబాల్ పోటీల్లో గోల్డ్‌మెడల్ సాధించి ఇతను ఇంటర్నేషనల్ జట్టుకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా పోరుమామిళ్లలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నరసింహారావును ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి అభినందనలు తెలియజేసి, ఆయన మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలో నిరుపేద విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనపరచడంతో వారు జాతీయస్థాయి పోటీకి సెలెక్ట్ అయి ప్రస్తుతం అంతర్జాతీయ స్థాయికి వెళ్లడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఓబుల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, జయరాంరెడ్డి, శంకరయ్య, తిరుపాలు, నరసింహులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను నిష్పక్షపాతిగా పరిష్కారిస్తా

## తహసీల్దార్ వై.హరినాథ్ రెడ్డి



వేంపల్లె మేజర్ న్యూస్: మండల పరిధిలోని ప్రజా సమస్యలను నిష్పక్షపాతిగా పరిష్కరిస్తానని వేంపల్లె మండల తహసీల్దార్ వై.హరినాథ్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ రెవెన్యూ పరమైన సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఏమైనా సమస్య లుంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. రెవెన్యూ సిబ్బంది, ఆయా పార్టీల నాయకులు, శాలువ, పుష్ప గుచ్ఛాలు అందజేసి సత్కరించారు. డిప్యూటీ తహ సీల్దార్ శివలక్ష్మీ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లోకేష్, సర్వేయర్ శివారెడ్డి పాల్గొన్నారు.

# నూతన డిఎస్పీగా హుస్సేన్ పీరా



జమ్మలమడుగు మేజర్ న్యూస్ జమ్మలమడుగు పట్టణంలోని సబ్ డివిజనల్ పోలీసుఅధికారి కార్యాలయంలో నూతన డిఎస్పీగా జి.హుస్సేన్ పీరా ఈ రోజు పదవి బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో పెనుగొండ డిఎస్పీగా విధులు నిర్వహిస్తూ అక్కడి నుంచి అనంతపురం పోలీస్ ట్రైనింగ్ కాలేజీలో డిఎస్పీగా బదిలీపై వెళ్లారని, ప్రస్తుతం సార్వత్రిక ఎన్నికల తర్వాత సాధారణ బదిలీలలో భాగంగా జమ్మలమడుగుకు డిఎస్పీగా వచ్చినట్లు తెలిపారు. నూతన డిఎస్పి హుస్సేన్ పీరా మాట్లాడుతూ జమ్మల మడుగు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పోలీస్ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలని ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం పర్యవేక్షిస్తూ ఉంటామని తెలిపారు. రౌడీ షీటర్లు గొడవలకు పాల్పడకుండా, అవాంఛనీయ కార్యక్రమాలకు పాల్పడకుండా ప్రశాంత వాతా వరణంలో జీవించాలని సూచించారు.

# బాధ్యతలు చేపట్టిన తాసిల్దార్



చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్ చింత కానిదిన్నె మండల తాసిల్దార్‌గా నాగేశ్వర రావు బాధ్యతలు చేపట్టారు. బుధవారము తాసిల్దార్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాసిల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రజల, రైతుల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు బాధ్యత హితంగా పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు పాల్గొన్నారు

# నేడు నాగుల చవితి



చక్రాయపేట మేజర్ న్యూస్: దిగు దిగు నాగ దివ్య సుందరనాగో అన్న పాట వినగానే నాగుల చవితి పండుగ గుర్తొస్తుంది. నాగుల చవితి పండుగ అనగానే నాగుపాము గుర్తుకొస్తుంది. నాగుపాము పేరు వినగానే పుట్ట గుర్తుకు వస్తుంది. పుట్టకు పాలు పోయడం నాగుల చవితి పండుగ విశిష్టతకు అద్దం పడుతుంది. శ్రావణమాసం శుద్ధ చతుర్థి నాడు నాగుల చవితి పండుగ జరుపు కోవడం ఆనవాయితీ. ప్రకృతి మానవుని మనుగడకు జీవనాధారం కావడంతో దైవ స్వరూపంగా భావించిన మన పూర్వీకులు చెట్టును పుట్టను రాయిని రప్పను కొండను కోనను నదిని పర్వతాన్ని ఇలా సమస్త వాటిని దైవ స్వరూపంగా చూసుకుంటూ పూజిస్తూ వస్తున్నారు. ఈ పండుగను మహిళలు ఎక్కువ ప్రాధాన్యతని ఇస్తారు. పండుగ రోజు ఉపవాస దీక్షలు చేపడతారు. తదుపరి మరుసటి రోజు పుట్ట వద్దకు వెళ్లి పాలు పోసి ఉపవాస దీక్ష విరమిస్తారు. ఈ పండుగ పల్లెటూర్లలో సందడి కనిపిస్తుంది. దేవాలయాలలో రాతి విగ్రహజంట పాములు (పెనవేసుకున్న) వాటికి పూజలు నిర్వహిస్తారు. నాగుల చవితి పండుగ రోజున సర్పాలను పూజిస్తే సర్వ రోగాలు వైవాహిక దాంపత్య దోషాలు తొలగిపోయి ఆరోగ్య వంతంగా ఉంటారనేది భక్తుల నమ్మకం. కుజదోషం కాలసర్ప దోషానికి ఆదిదేవత సుబ్రహ్మణ్యం స్వామి కావున నాగుపాము పూజ చేస్తే కళత్ర దోషాలు తొలగిపోతాయని శాస్త్రాలు చెబుతున్నాయి. ప్రాచీన కాలం నుంచి ఇలాంటి సంప్రదాయాలు కొనసాగుతూ నేటికీ కొన సాగుతూ వస్తున్నాయి. ఈ నాగుల చవితి వేడుకలు తెలుగు రాష్ట్రాలలో ఒక్కో ప్రాంతంలో ఒక్కో విధంగా జరుపుకుంటారు. కొన్ని ప్రాంతాలలో దీపావళి అమావాస్య తరువాత వచ్చే కార్తీక శుద్ధ చతుర్థి నాడు నాగుల చవితి పండుగ జరుపుకుంటారు. మరికొన్ని ప్రాంతాలలో ఎక్కువగా రాయలసీమ ప్రాంతంలో రావణ శుద్ధ చతుర్థి నాడు జరుపుకుంటారు. ఈ పాములు పంట పొలాల్లోని క్రిమి కీటకాలను తినడం వల్ల రైతులకు ఎలాంటి నష్టం లేకుండా దోహదపడతాయి. పకృతి పరంగా అవి ఎంతో కొంత రైతులకు సహాయం చేస్తాయని పలువురు పెద్దలు వ్యాఖ్యానిస్తున్నారు ఈ పాములు ఎక్కువగా నాగుల చవితి పండుగ సందర్భంగా కనిపిస్తాయి. ఈ నాగుల చవితి పండుగ ఖరీఫ్ సీజన్లో వస్తుంది. ఇదే సమయానికి రైతులు కూడా వివిధ పంటలను సాగు చేసి ఉంటారు. వర్షాలు రావడంతో పంట పొలాలన్నీ పచ్చదనం నింపుకొని ఉంటాయి. దీనితో పాములు ఆహారం కోసం వస్తాయి. పండుగ సమయానికి కనిపించడంతో నాగుపాముకు పాలు పోసి పూజించడం ఆనవాయితీ. కానీ వాస్తవానికి పుట్టలో పాలు పోయకూడదని అవి వాటికి అరగని విజ్ఞాన శాస్త్రం చెబుతోంది. పుట్టలో పాలు పోయడం వల్ల లోపల భాగం తడిసిపోయి వాటికి ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని కూడా విజ్ఞాన శాస్త్రం చెబుతోంది. మన చర్యల వల్ల ఏ ప్రాణికి ఇది కలగనప్పుడే పుణ్యం లభిస్తుందని పురాణాలు చెబుతున్నాయి.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

## ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి



చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ చేయాలని కమలాపురం శాసన సభ్యులు పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి తెలిపారు. బుధవారం చింతకొమ్మదిన్నె మండలంలోని గంగమ్మతల్లి దేవాలయ ఆవరణములో కమలాపురం శాసన సభ్యులు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఎమ్మెల్యే రాకతో స్థానిక నాయకులు, అధికారులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటడం వల్ల చల్లదనాన్ని ఇవ్వడంతో పాటు ఆక్సిజన్ అందిస్తాయని ఆయన తెలిపారు. తల్లి పేరిట మొక్కలు నాటే కార్యక్రమం మండలంలోని అన్ని స్కూల్లలో చెప్పట్టాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. మొక్కలు నాటడం వల్ల భావితరాలకు ఎంతో ఉపయోగ పడుతుందని ఆయన అన్నారు. అధికారులు బాధ్యతాయుతంగా మొక్క లు నాటే కార్య క్రమాన్ని చేపట్టాలన్నారు. పట్టణాల ప్రాంతాల్లో చెట్ల శాతం తక్కువ ఉందని ఆయన తెలిపారు. అనంతరం స్థానిక ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులను స్వీకరించి సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కృష్ణారెడ్డి, మోహన్‌బాబు సర్పంచ్ మహేశ్వర్ రెడ్డి, వీరకుమార్ రెడ్డి, నజీర్, మాజీ సర్పంచ్ నాగేంద్ర ప్రసాద్ రెడ్డి, అధికారులు ఏపీఓ రామానుజుల రెడ్డి పాల్గొన్నారు.

# జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వ నమోదు అమోఘం

## జనసేన పార్టీ కోఆర్డినేటర్ నల్లంశెట్టి నాగార్జున



జమ్మలమడుగు మేజర్ న్యూస్ జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమం జమ్మలమడుగు నియోజక వర్గంలో అమోఘంగా నిర్వహించి కీలక లక్ష్యాన్ని సాధించడం సంతోషంగా ఉందని జమ్మలమడుగు జన సేన పార్టీ కోఆర్డినేటర్ నాగార్జున పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాగార్జున విలేకరులతో మాట్లాడుతూ 4వ విడత జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదులో జమ్మలమడుగు నుండి మొత్తం 1242 సభ్యత్వాలు నమోదు చేశామన్నారు. జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మహా యజ్ఞంలా భావించి తాను సొంతంగా 600 పైగా సభ్యత్వాలను నమోదు చేశానన్నారు. ఈ సభ్యత్వాల నమోదు కార్యక్రమంలో తమ వంతుగా జనసైనికులు, వీర మహిళలు సభ్యత్వ నమోదులో కీలక పాత్ర పోషించారు అని అన్నారు. ఈ సందర్భంగా సభ్యత్వ నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలి పారు. భవిష్యత్తులో జనసేన పార్టీ నాయకులకు కార్యకర్తలకు, జనసైనికులకు ఎలాంటి సమస్య వచ్చిన ముందుండి పరిష్కరిస్తామన్నారు.

# రోడ్డు భద్రతపై అవగాహన కల్పించిన దాల్మియా భారత్ ఫౌండేషన్



జమ్మలమడుగు మేజర్ న్యూస్ సామాజిక భద్రతను పెంపొందించడంతో పాటు దీని పైన అవగాహన కల్పించడం కోసం కడప వేదికగా దాల్మియా భారత్ లిమిటెడ్ (డీబీఎఫ్) ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన ర్యాలీని నిర్వహించారు. దాల్మియా భారత్ లిమిటెడ్‌కు చెందిన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్)లో భాగంగా నిర్వహించిన ఈ ర్యాలీ కలెక్టరేట్ నుంచి కోటిరెడ్డి సర్కిల్ వరకు 2 కిలోమీటర్ల మేర జరిగింది. ఈ ర్యాలీలో స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని ద్విచక్ర వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. రోడ్డు భద్రతపై అవగాహన కల్పించమే కాకుండా ప్రమాదంలో రక్షణనిచ్చే 200 క్రాష్ హెల్మెట్‌లను స్థానికంగా డ్రైవింగ్ లైసెన్సులు కలిగిన వ్యక్తులకు పంపిణీ చేశారు. కడప ప్లాంట్‌లోని సీఎస్ఆర్ బృందం 100 హెల్మెట్‌లను కడప జిల్లా కలెక్టర్‌కు అందించగా, మిగిలిన హెల్మెట్‌లను పొరుగు గ్రామాలలోని అర్హులైన వారికి పంపిణీ చేశారు. భద్రత కు సంబంధించిన పలు అంశాలపైన అవగాహన కల్పిస్తూ., సంబంధిత సమా చారంతో కూడిన కరపత్రాలు, మెటీరియల్‌లను పంపిణీ చేశారు. ఈ ర్యాలీ...క్రమంగా పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో భద్రతా సంర క్షణ కోసం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను ప్రతిస్పందిస్తుంది. ఈ విషయంలో హైకోర్ట్ ఆందోళన వ్యక్తం చేయడంతో పాటు జిల్లా కలెక్టరేట్ ద్వారా దిద్దుబాటు చర్యలకు పిలుపునిచ్చింది. ఈ అవగాహన ర్యాలీ గురించి కడప యూనిట్ హెడ్ ముఖేష్ కుమార్ సిన్హా మాట్లాడుతూ.., సామాజిక బాధ్యతగా నిర్వహించిన తమ ప్రయత్నం సమాజ భద్రత, బాధ్యతాయుతమైన పౌరుల పట్ల కొనసాగుతున్న వారి అంకితభావాన్ని ప్రతిబింబిస్తుందని తెలిపారు. ప్రభావవంతమైన కార్యక్రమాన్ని నిర్వహించాలనే లక్ష్యంలో భాగం గా రోడ్డు భద్రత గురించి అవగాహన పెంచడంతో పాటుగా అత్యవసర పరిస్థితుల్లో రక్షణనిచ్చే హెల్మెట్‌లను అందించామని అన్నారు. సురక్షితమైన ప్రయాణ నియమాలను ప్రోత్సహించడానికి, అందరికీ సురక్షితమైన వాతావరణాన్ని అందించడానికి స్థానిక అధికారులు, కమ్యూనిటీ సభ్యులు సైతం సహకరించడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువకులు, సంస్థ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# చిరు సన్మానం



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమామిళ్ల మండలం నూతన తహసిల్దారుగా సోమవారం చంద్రశేఖర్ రెడ్డి పదవి బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న పోరుమామిళ్ల మండల తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కొండ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఆయనకు పూలమాల, శాలవాను కప్పి చిరుసత్కారం చేశారు. మండలంలో ప్రజలకు రెవిన్యూ పరమైన సమస్యలను సత్వరమే పరిష్కారం దిశగా చొరవ చూపాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సెట్టెం ప్రతాప్, వెంకట్ రెడ్డి, కృష్ణారెడ్డి, అతికారి రాజా, అయూబ్, పఠాన్, కవలకుంట్ల స్వామి పాల్గొన్నారు.

# ఎమ్ఆర్ఓను కలిసిన భవన నిర్మాణ కార్మిక నేతలు



వేంపల్లె మేజర్ న్యూస్: నూతన బాధ్యతలు చేపట్టిన వేంపల్లె మండల ఎమ్ఆర్ఓ వై.హరినాథ్ రెడ్డిని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నేతలు కలిశారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు బల్లారపు రామాంజనేయులు, ఉపాధ్యక్షుడు చల్లా బాలాజీలు కలిసి ఎమ్ఆర్ఓను సత్కరించారు. అనంతరం ఆయనకు స్వాగతాభివానం తెలిపారు. ఈ సందర్భంగా ఆ సంఘ నేతలు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు సంబంధించిన సమస్యలపై దృష్టి సారించి, పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

# వంద శాతం సబ్సిడీతో పండ్ల తోటల పెంపకం

తొండూరు మేజర్ న్యూస్ తొండూరు మండలంలోని పండ్ల తోటల పెంపకంపై ఆసక్తి ఉన్న రైతులు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా వంద శాతం సబ్సిడీతో ప్రభుత్వం మొక్కలు అందిస్తుందని ఉపాధి ఏపీవో యం లావణ్య కుమారి పేర్కొన్నార్ను స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పండ్లతోటల పెంపకానికి రైతులకు ప్రభుత్వం వంద శాతం సబ్సిడీతో చిన్న, సన్నకారు రైతులకు మామిడి, చీని, నిమ్మ,జామ, సపోటా, కొబ్బరి, సీతాఫలం, దానిమ్మ, నేరేడు, ఆపిల్బేర్, డ్రాగన్ ఫ్రూట్స్ వంటి రకాల పండ్ల మొక్కలను అందిస్తు న్నార్ను రైతులు సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్లను సంప్రదించి ఉపాధి హామీ జాబ్ కార్డులు,పట్టాదార్ పాస్‌పుస్తకం, సన్న, చిన్నకారు రైతు పత్రం జిరాక్స్ కాపీలు అందించి పండ్ల మొక్కలను నాటు కోవాలని ఆమె తెలిపారు.

# నేతన్నలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది

## చేనేత కార్మిక సంఘం




జమ్మలమడుగు రూరల్ మేజర్ న్యూస్ ఆగష్టు7: ప్రభుత్వాలు మారుతున్న పాలకులు మారుతున్న చేనేతల బ్రతుకులు మారడం లేదు అని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు వీరణాల శివ నారాయణ తెలిపారు. బుధవారం జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో పాత బస్టాండ్ వద్ద గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి చేనేతల సమస్యలపైన పాలకుల ఆలోచనలు మారాలని కోరుతూ గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా శివ నారాయణ మాట్లాడుతూ చేనేతల పరిస్థితులు రోజు రోజుకు అధ్వాన్న పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. మూడి సరుకుల ధరలు పెరిగి తగిన గిట్టుబాటు ధరలు లేక నేతన్న కుదేలవుతున్నడు అన్నారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం చేనేతల పై జీఎస్టీ వేయడంతో మరింత భారం అయ్యింది అన్నారు. జిల్లాలో నేతన్న నేస్తం చేనేత కార్మికులకు చాలా మందికి రాలేదు అన్నారు. ఇప్పుడు ప్రభుత్వం మారింది చేనేతల కనీసం మగ్గంనేసుకునే ఏర్పా టుకు కుటుంబానికి ఐదుసెంట్లు స్థలం ఇవ్వాలని కోరుతున్నాము అన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన జగనన్న ఇల్లు 1.50 సెంటు ఏమాత్రం సరిపోలేదు అన్నారు. ప్రతి చేనేత కర్మకునికి 200 యూనిట్ల ఉచిత కరెంటు హామీ ప్రభుత్వం అమలుపరాచాలని కోరుతున్నాం అన్నారు. పక్కనే వున్న చేనేత టెక్స్టైల్ పార్క్ పూర్తి చేసి చేనేతలకు అందుబాటులోకి తేవాలని కోరుతున్నాం అన్నారు. కార్యక్రమంలో నాయకులు కొండయ్య, లక్ష్మీ నారాయణ, దాసు, కృష్ణ, ముని, శంకర్,కృష్ణయ్య పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాల కరపత్రాలు ఆవిష్కరణ



యర్రగుంట్ల మేజర్‌న్యూస్ :తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో బుధవారం నగరంలోని వినాయక నగర్ అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల ప్రాముఖ్యత గురించి ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా సమతా కో కన్వీనర్ హన్నా ఎస్తేరు పాల్గొని తనులకు తల్లిపాలు పిల్లలకు వారి ఆరోగ్యంలో ఏ విధంగా కీలకపాత్ర పోషిస్తాయో వివరించారు. పిల్లల ఆరోగ్యానికి అత్యంత అవసరమని, ఇవి శిశువుల శరీరానికి సరైన పోషకాలను అందించడం ద్వారా వారిని ఆరోగ్యంగా మరియు బలంగా ఉంచుతాయని ఆమె అన్నారు. పిల్లలు తల్లి పాలు తాగడం వల్ల శిష్యులకు వివిధ రకాలైన వ్యాధులు అంటువ్యాధుల నుండి రక్షణ లభిస్తుంది అన్నారు. అంగన్వాడీ టీచర్ ప్రసన్న కుమారి మాట్లాడుతూ పిల్లల్లో మానసిక శారీరక అభివృద్ధికి తల్లిపాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి అన్నారు. ప్రతి ఒక్కరూ తల్లిపాలను ప్రోత్సహించాలని తెలిపారు. అనంతరం కరపత్రం విడుదల చేసి తల్లులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక అంగన్వాడీ టీచర్లు ప్రసన్నకుమారి, కుసుమ కుమారి అంగన్వాడి పరిధిలోని తల్లులు పాల్గొన్నారు.

## నాటు తుపాకీతో కాల్చుకొని వ్యక్తి ఆత్మహత్య

### నాటు తుపాకీ ఎక్కడిది, ఎవరికిచ్చారు?



సంబేపల్లి, మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా సంబేపల్లి మండలం ముద్దినేనివాండ్ల పల్లె వద్ద నాటు తుపాకీతో కాల్చుకున్న ఘటన స్థానికంగా కలకలం రేపుతోంది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన రాజగోపాల్ మృతి చెందాడు. ఇటుకల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న రాజగోపాల్‌కు 15 లక్షలు అప్పు, ఆరోగ్య సమస్యలు ఉండటంతో మనస్థాపానికి చెంది నాటు తుపాకీతో కాల్చుకొని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిసిందే. రాజగోపాల్కు నాటు తుపాకి ఎక్కడిది, ఎంత కాలం నుంచి అతని వద్ద ఉంది అనే దానిపై క్లూస్ టీం పరిశీలిస్తుంది. ఈ సంఘటనపై పోలీసులు దర్యాప్తు చేసి కేసు నమోదు చేసినట్లు సిఐ తులసీరామ్ తెలిపారు.

## పంట నమోదు చేస్తేనే ప్రయోజనాలు

### చింతకుంటలో పరిశీలన



ముద్దనూరు మేజర్‌న్యూస్: ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో పంటలను సాగు చేసిన రైతులు తాము సాగు చేసిన ప్రతి పంటను నమోదు చేయిస్తేనే ప్రయోజనాలు పొందగలరని, లేకుంటే ప్రయోజనాలను పొందలేరని ముద్దనూరు వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. గురువారం ముద్దనూరు మండలంలోని చింతకుంట గ్రామంలో పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు సూచనలు, సలహాలను అందించారు. రైతులు తాము సాగు చేసిన ప్రతి పంటను, ప్రతి సర్వే నంబర్‌ను పంట నమోదు చేయించుకోవాలని ఇలా నమోదు చేయించుకోవడం ద్వారా వ్యవసాయ శాఖ అమలుపరిచే పథకాల లబ్ధిని పొందవచ్చు అన్నారు. ఈ పంట నమోదుతో రైతులు పండించిన ధాన్యపు ఉత్పత్తులు, మార్కెట్ ధర కంటే తక్కువ ఉన్నప్పుడు, ప్రభుత్వం ఏర్పాటు చేసిన మద్దతు ధరకే అమ్ముకోవడానికి అవకాశం ఉంటుందని అలాగే ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు పంట నష్ట పరిహారం పొందేందుకు, పంటల భీమా పొందుటకు అవకాశం ఉంటుందన్నారు. అలాగే ఈ పంట నమోదు ద్వారా పంట రుణాలు పొందవచ్చు అన్నారు. ప్రతి రైతు తప్పకుండా ఆయా రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించి, పాస్ పుస్తకం, ఆధార్ కార్డ్, సెల్ నెంబర్ తీసుకొని వెళ్లి, వివరాలను అందించి పంట నమోదు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్. ఎస్.కె. సిబ్బంది, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పేద ప్రజలకి ఇంటి పట్టాల మంజూరు చేయాలి సిపిఐ డిమాండ్




గోపవరం, మేజర్ న్యూస్:గోపవరం మండలం పరిధిలోని గత ప్రభుత్వ హయాంలో భూకబ్జాలపై గోపవరం తహసిల్దార్ కార్యాలయం ఎదుట కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) గోపవరం మండల సమితి ఆధ్వర్యంలో ధర్నా ఏడు నెలల కా లంగా పిపి కుంట వద్ద గుడిసెలువేసుకునిరనివాసం ఉంటున్న ప్రతి పేదవాడికి ఇంటి పట్టాల మంజూరు చేయాలని సిపిఐ డిమాండ్ చేసింది. ఈ ధర్నా కార్యక్రమానికి గోపవరం మండల ప్రజలు వందలాదిమంది నిరసన.ఈ ధర్న కార్యక్రమం బద్వేల్ ఏరియా కార్యవర్గ సభ్యులు పివి రమణ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ గారు ముఖ్య అతిథులుగా పాల్గొని గోపవరం మండలంలోని ముఖ్యముగా మడకల వారిపల్లి పంచాయతీ, మరియు, బె తాయిపల్లి, బెడుసుపల్లి, పంచాయతీల లో వందలాది ఎకరాలు భూ కబ్జాదారులు భూమిని కబ్జా చేసి కోట్లాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్న పట్టించుకో రెవెన్యూ అధికారులు మరి పేదోడు ప్రభుత్వ స్థలంలో రెండు సెంట్లులో గుడిసె వేసుకుంటే హుటా హుటిన రెవిన్యూ అధికారులు అక్కడికి చేరుకొని అక్కడ గుడిసె వేస్కున్నటువంటి గుడిసె వాసులను భయభ్రాంతులకు గురిచేసి వారిని భయపెట్టి ఆ స్థలాన్ని భూ కబ్జాదారులకు కట్టబెట్టే దిశగా రెవిన్యూ అధికారులు వ్యవహరించే తీరును సిపిఐ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. వారు మాట్లాడుతూ గోపవరం మండల పరిధిలోని మడకల వారి పల్లి గ్రామ పొలం సర్వే నెంబర్ 953 954 నంబర్లలో గతంలో %చీ+హా% లకు కేటాయించిన స్థలాలను మరియు పబ్లిక్ పర్పస్ ప్రజా అవసరాల నిమిత్తం ఉపయోగపడేటువంటి స్థలాలను సైతం కొంతమంది భూకబ్జాదారులు అక్రమ నిర్మాణాలు చేపట్టి గుడుల పేరుతో చర్చిల పేరుతో మసీదుల పేరుతో కోట్లాది రూపాయలు సొమ్ము చేసుకున్నప్పటికీ చోద్యం చూశారే తప్ప కబ్జాదారులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గమైనటువంటి చర్య అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మరి పేదోడు అన్ని పన్నులు చెల్లిస్తూ బాడుగ ఇంట్లో ఉన్నప్పటికీ ప్రభుత్వ స్థలం లో గుడిసె వేసుకుంటే మరి రెవెన్యూ అధికారులు ఆ గుడిసవాసుల బెదిరించి రాత్రికి రాత్రులలో గుడిసెలు కూల్చివేసి నిప్పంటిచ్చేటువంటి ప్రయత్నం చేయడం సిగ్గుచేటని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బద్వేల్ పట్టణ కార్యదర్శి బాలు గోపవరం మండల కార్యదర్శి గూడూరు పెంచలయ్య ఏఐవైఎఫ్ నాయకులు బండి అనిల్ కుమార్ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఖాదర్ బాషా వెంకటయ్య సహాయ కార్యదర్శి ఓబులేసు పెంచలయ్య ఓబులమ్మ సుప్రజ లచ్చుమ్మ గురయ్యా రాజేష్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత దినోత్సవం ర్యాలీ




జమ్మలమడుగు, మేజర్ న్యూస్ : స్వాతంత్ర్య సముపార్జనలో ప్రధాన భూమిక వహించిన చేనేత పరిశ్రమ 10 జాతీయ చేనేత దినోత్సవం బుధవారం నాడు ర్యాలీగా నేతన్నలు వేపరాల గ్రామం నుంచి జమ్మలమడుగు అంబేడ్కర్ విగ్రహం వరకు కొనసాగించారు.ఈ సందర్భంగా చేనేత నాయకులు మాట్లాడుతూ విదేశీ దుస్తులు కాకుండా స్వదేశీ దుస్తులు ధరించాలని మహాత్మాగాంధీ పిలుపు మేరకు చేనేత పరిశ్రమ మొత్తం స్వాతంత్ర సముపార్జనలో తాము సైతం అంటూ పాల్గొన్నారు. చేనేత పరిశ్రమను గుర్తించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆగస్ట్ 7వ తేదేని దేశవ్యాప్తంగా చేనేత దినోత్సవంగా ప్రకటించారు. నాటినుంచి ప్రతి ఆగస్ట్ 7వ తేదీన చేనేత దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేనేత ఐక్య వేదిక జాతీయ ఉపాధ్యక్షులు కాటా రామదాసు,బిజెపి జమ్మలమడుగు కన్వీనర్ జొల్లు కొండయ్య, మైలవరం మండల బిజెపి అధ్యక్షుడు నగళ్లపాటి శ్రీనివాసులు ,చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలసిన అభినేత్ర



రైల్వే కోడూరు, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం సిపిఎం ట్రస్ట్ చైర్మన్ జి.అభినేత్ర మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన తన చేతిపై వేసుకున్న టాటూను చంద్రబాబుకు చూపించారు. ఇందుకు ముఖ్యమంత్రి ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా అభినేత్రి మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన కొన్ని సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని, ఆ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని విన్నవించానని ఆయన తెలియజేశారు. కష్టపడ్డ తెలుగుదేశం నాయకులకు కార్యకర్తలకు మంచి గుర్తింపు ఇస్తే దేశంలోనే టిడిపి పార్టీకి తిరుగుండదని, కార్యకర్తలను నమ్ముకుని ముందుకు నడుస్తున్న ఏకైక పార్టీ తెలుగుదేశం అని ఆయన తెలియజేశారు. తాను చంద్రబాబుకి వీర విధేయుడినీ అని, భవిష్యత్తులో కూడా పార్టీ కోసం కష్టపడతానని ఆయన తెలిపారు.

## ఘనంగా ప్రపంచ తల్లిపాల వార్షికోత్సవాలు



సంబేపల్లి, మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా సంబేపల్లి మండలం గురిగింజాకుంట హరిజనవాడ లోని అంగన్వాడి కేంద్రంలో గర్భవతులకు, తల్లులకు అంగన్వాడి టీచర్లకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి సంబేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి మధుసూదన్ రెడ్డి మరియు సూపర్వైజర్ జ్యోతి అవగాహన సదస్సు గురించి నిర్వహించారు. అందులో భాగంగా సూపర్వైజర్ జ్యోతి మాట్లాడుతూ గర్భవతులు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని బిడ్డ పుట్టిన వెంటనే అరగంట తర్వాత బిడ్డకు మురి పాలు తాగించాలని మరియు మురిపాల ప్రాముఖ్యత గురించి బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి న్యూమోనియా, డయేరియా నివారణ, తల్లులకు రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ గురించి ఆమె తెలిపారు పుట్టిన ఆరు నెలల వరకు తల్లిపాలే తాపించాలని అన్నారు. అంగన్వాడి సూపర్వైజర్ జ్యోతి ఏఎన్ఎం రెడ్డమ్మ, అంగన్వాడి టీచర్లు జ్యోతి,నాగరత్నమ్మ, అంజలి టీచర్లు రెడ్డన్న విద్యార్థిని విద్యార్థులు తల్లులు, గర్భవతులు పిల్లలు పాల్గొన్నారు.

## మండల తహశిల్దారుగా బాధ్యతలు చేపట్టిన రాజసింహ నరేంద్ర



మైదుకూరు, మేజర్ న్యూస్: : మైదుకూరు పట్టణ నూతన తహశిల్దా రుగా వి.రా జసింహ నరేంద్ర బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో డిప్యూటి తహశిల్దారుగా పనిచసి ఉన్నతాధికారుల మన్ననలు పొందిన అనుభవం ఉంది. ఇటీవల చక్రాయపేట నుండి ఎన్నికల విధుల్లో భాగంగా తిరుపతికి వెళ్ళి నేడు మైదుకూరుకు రావడం జరిగింది. అనం తరం ఆయన మాట్లాడుతూ పట్టణంలో అక్రమ లే ఔట్లు గాని, పౌర సరఫరాలలో గాని ఎలాంటి అక్రమాలు లేకుండా పట్టణ ప్రజలకు అందు బాటులో ఉండి గతంలో మాదిరిగా ప్రశంసలు పొందుతానన్నారు. అనం తరం కార్యాలయ సిబ్బంది ఆయన పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# కాంట్రాక్టు ఉద్యోగులు ఆత్మహత్యయత్నం



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ పులివెందులలోని మార్కెట్ యార్డ్‌లో పనిచేస్తున్న కాంటాక్ట్ ఉద్యోగులు ఆత్మహత్యాయత్నం సంఘటన చోటు చేసుకోవడం జరిగింది. వివరాలకు వెళితే అకారణంగా ఉద్యోగం నుంచి తొలగించారంటూ ఇద్దరు అవుట్సోర్సింగ్ ఉద్యోగుల ఆత్మహత్యాయత్నం కార్యాలయంలో పురుగుల మందు తాగేందుకు ప్రయత్నించిన ఉద్యోగులు, ఇటీవల ఉద్యోగం నుంచి తొలగిస్తున్నట్లు నోటీసు ఇచ్చిన అధికారులు. గత ప్రభుత్వంలో తమకు ఉద్యోగాలు వచ్చాయని అయితే ఏ కారణము తెలపకుండా నోటీసులు ఇస్తున్నారని మనస్తాపంతో ఆత్మహత్యాయత్నానికి పాలు పడేయత్నం చేసినట్లు ఉద్యోగస్తులు తెలిపారు

# ఆగస్టు 15 ప్రారంభోత్సవానికి సిద్ధమవుతున్న అన్న క్యాంటీన్



జమ్మలమడుగు రూరల్ మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు ప్రతి పేదవానికి సరైన సమయానికి అందం అందించాలని ఇటువంటి ఆలోచనలో భాగంగా అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగింది. 2019లో అధికారంలోకి వచ్చినటువంటి వైఎస్ఆర్సిపి అన్న క్యాంటీన్లను మూసి వేయడం జరిగింది. 2024లో అధికారంలోకి వచ్చినటువంటి తెలుగుదేశం పార్టీ అన్న క్యాంటీన్ ప్రారంభిం చడానికి ఆగస్టు 25న ముహూర్తాన్ని ఖరారు చేసింది. జమ్మలమడుగులో తాడిపత్రి రోడ్డులో ఆగస్టు 15న ప్రారం భానికి సిద్ధమవుతున్నటువంటి అన్న క్యాంటీన్ జమ్మలమడుగు తెలుగుదేశంపార్టీ ఇన్చార్జ్ భూపేష్‌రెడ్డి కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు.

# మధ్యాహ్నం భోజన పథకాన్ని పరిశీలించిన ఎమ్మెల్సీ రామ్‌గోపాల్ రెడ్డి



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ పులివెందుల పట్టణం నగరిగుట్టలో వున్న సత్రం బడి, రవీంద్రనాథ్ ఉన్నత పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా భోజన నాణ్యత గురించి పిల్లలను అడగడం జరిగింది. పిల్లలు సంతోషం వ్యక్తం చేసారు .సరఫరా అవుతున్న గుడ్డు నాణ్యతను పరిశీలించగా తక్కువ సైజు తూకం వున్న గుడ్లను కాంట్రాక్టర్ సరఫరా చేస్తున్నట్లు తెలుస్తోంది. చాలా చిన్న గుడ్లు వస్తున్నాయని టీచర్లు కూడా తెలిపారు. ఈ విషయమై జిల్లా అధికారుల దృష్టికి తీసుకు పోతానని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి తెలిపారు చెప్పారు .భోజనం వండే చోట ,వడ్డించే చోట పరిసరాలను పరిశుభ్రాంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచనలు సలహాలు అందించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది అధ్యాప కులు టిడిపి నాయకులు శివారెడ్డి పాల్గొన్నారు.

# రైతులకు న్యాయం జరిగేలా చూస్తాం

## ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ రామగోపాల్ రెడ్డి పులివెందుల మార్కెట్ యార్డ్‌ను సందర్శించి చీనీ వేలం పాటను పరిశీలించారు. రైతులతో, వ్యాపా రులతో కలిసి మాట్లాడారు రైతు లకు ధరల విషయంలో అన్యా యం జరగకుండా, డబ్బులు చెల్లిం చే విషయంలో మోసం జరగ కుండా జాగ్రత్తగా ఉండా లని వ్యాపారులకు, యార్డ్ సిబ్బందికి సూచించారు. వాటిలో భాగంగా వ్యాపారస్తులు తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎమ్మె ల్సీ రాంగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకురాగా సమస్య పరిష్కారాలకు తప్పకుండా కృషి చేస్తానని వారికి భరోసా కల్పించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దళితుల భూములను అన్యాక్రాంతం చేయడం తగదు

## ఏపి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్య మాదిగ

కడప సిటి మేజర్ న్యూస్: జిల్లాలోని దళితుల భూములను అగ్రవర్ణాల వారు అన్యాక్రాంతం చేయడం తగదని ఏపి ఎమ్మార్పీ ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్య మాదిగ అన్నారు బుధవా రం స్థానిక వైఎస్సార్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ బద్వేలు తాలూకా బ్రహ్మంగారి మఠం మండ లం పరిధిలో ఉన్న రేకల కుంట గ్రామ పొలం లో సర్వే నంబర్ 503/ఎ లో బద్వేలు కు చెందిన బింగి ఓబులేసు కు ఆయన భార్య మౌలిక కు 4 ఎకరాల భూమిని జీవనోపాధి కోసం ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు అయితే ఆ భూమిని కబ్జా చేసేందుకు బద్వేలు పట్టణానికి చెందిన పోకల మల్లేశ్వర రెడ్డి, అంబవరం సుబ్బారెడ్డి అనే వ్యక్తులు ఓబులేసు కు చెందిన భూమిని కబ్జా చేసేందుకు దౌర్జన్యం చేస్తున్నారని ఆరోపించారు వారి మీద ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయడం జరిగిందని చెప్పారు అయితే వారు కూడా భూమిలో ఉన్న చెట్లు నరికారని దళితుల పై కూడా మరో కేసు పెట్టారని వాపోయారు ఆ భూమి లోకి రాకుండా బెదిరింపు లకు పాల్పడుతున్నారని చెప్పారు ఎస్సీ ఎస్టీ భూముల్లో అగ్రవర్ణాల వారు దిగకుండా చూడాలని అన్నారు జేసి స్థాయి అధికారి చేత సమగ్ర విచారణ జరిపించి ఓబులేసు, మౌనికలకు న్యాయం చేయాలని వీరయ్య మాదిగ కోరారు రాష్ట్ర కార్యదర్శి ఆంజనేయులు, వెంకట నారాయణ, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు

# ఐటిఐ విద్యార్థుల సమస్యను వెంటనే పరిష్కరించాలి

## టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు



జమ్మలమడుగు రూరల్ మేజర్ న్యూస్: ఐటిఐ విద్యార్థుల సమస్యలను పరిష్కరించుట కొరకు జమ్మలమడుగు రెవెన్యూ డివిజన్ ఇంచార్జి అధికారి శాంతమ్మకు టి న్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు బిజి వేముల చేతన్ రెడ్డి, రెడ్డి భార్గవ్, జిల్లా కార్యనిర్వహకదర్శి రామాంజ నేయరెడ్డి, రాజేష్, మహేష్ వినతిపత్రం అందజేశారు. కడప జిల్లాలోని జమ్మలమడుగు డివిజనల్ పరిధి లో పరీక్షా కేంద్రాలకు రవాణ సౌకర్యానికి అనుకూలంగా ఉన్న (జమ్మల మడుగు, యర్రగుంట్ల ) కేంద్రాలకు కాకుండా కడప జిల్లా ఐటిఐ కన్వీనర్ విద్యార్థులకు రవాణా సౌకర్యం లేని మరియు సమయానికి అనుకూలం లేని బస్సు రవాణా వంటి పరీక్షా కేంద్రాలను. కలసపాడు, తొండూరు వంటి దూరమైన కేంద్రాలకు వేసి 100 విద్యార్థులు పాస్ కావాలని ప్రైవేట్ ఐటిఐ యాజ మాన్యాలకు కన్వీనర్ కొమ్ము కాస్తు న్నారు. గతంలో ఈ దూరమైన పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు వెళ్ళారు. చాలమంది దారి మధ్యలో ప్రమా దానికి గురి అయ్యారు. విద్యార్థులకు బస్సు లు దొరకక చాలా అవస్థలు పడ్డారు. ఇదే విషయం గత కలెక్టర్ విజయరామ రాజుని కలిసి ఫిర్యాదు చేయగా వెంటనే కన్వీనర్ గారిని బదిలీ చేయడం జరిగింది. కావున ఈ విద్యా సంవత్సరం జరుగుతున్న పరీక్షల కోసం ఐటిఐ విద్యార్థుల భవిష్యత్తుపై దయ యుంచి పరీక్ష కేంద్రాలను మార్పు చేయవలసినదిగా అభ్యర్థించరు.

# దేశ సంస్కృతికి చేనేత రంగం ప్రాముఖ్యమైంది



వేంపల్లె మేజర్ న్యూస్: దేశ సంస్కృతి, వారసత్వానికి చేనేత రంగం ఎంతో ప్రాముఖ్యమైందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యోగాంజనేయులు పేర్కొన్నారు. బుధవారం ఎన్ఎస్–ఎస్ ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన పులివెందుల ఆప్కో మేనేజర్ రవిశంకర్ మాట్లాడుతూ చేనేత వస్త్రాల తయారి, వాడకంపై అవగాహన కల్పించారు. ప్రాముఖ్యత గురించి చక్కగా వివరించారు. చేనేత వస్త్రాలను అందరూ ఆదరించాలని, అందుకు చేనేత కుటుంబాలకు సహకారం అందించాలన్నారు. అనంతరం పోస్టర్ ప్రెజేంటేషన్, ఫ్యాషన్ షోలలో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. కళాశాలలో ఏర్పాటు చేసిన చేనేత వస్త్రాల ప్రదర్శనకు మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ఓబుల్ రెడ్డి, డాక్టర్ మల్లేశ్వరమ్మ, అధ్యాపక బృందం, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తాం

## సిఐ సురేష్ రెడ్డి



వేంపల్లె మేజర్ న్యూస్: శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని వేంపల్లె సిఐ సురేష్ రెడ్డి అన్నారు. బుధవారం వేంపల్లె సిఐగా ఆయన బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ అసాంఘిక కార్యకలా పాలపై దృష్టి సారిస్తామన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటామని, సమస్య లు పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలపై గట్టి చర్యలు చేపడతామన్నారు. గతంలో ఆయన పులివెందుల ట్రాఫిక్ సిఐగా విధులు నిర్వహించారు.

# శ్రీ అభయ ఆంజనేయ స్వామి విగ్రహం ఊరేగింపు



పెద్దమాండ్యం మేజర్ న్యూస్: మండలలోని పెద్దమాండ్యం ఖాస్స లో శ్రీ అభయ ఆంజనేయ స్వామి విగ్రహం ఊరేగింపు బుధవారం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా స్వామి వారిని వివిధ పుష్పలతో అలంకరించి బాణాసంచా వేడుకలు తో, మంగళ వాయిద్యాలతో, గాడికోట చిన్న రెడ్డెయ్య కోలాటం బృందంచే వివిధ పురావిధుల్లో ఊరేగింపు గావించారు,గురువారం గణపతి పూజలు, కలిశా ఆరాధన శుక్రవారం ఉదయం విగ్రహం ప్రాణ ప్రతిష్ఠ, అభిషేకం, పూజ,వెద మంత్రాలచే గ్రామ పురోహితులు మణికంఠ శర్మ,, శివప్రసాద్, స్వామి, వేణుగోపాల్ శర్మ, హరీష్ శర్మ చే నిర్వహించడం జరుగుతుంది అని అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగునని కార్య నిర్వాహాలు తెలిపారు,

# ఒంగోలు ట్రిపుల్ ఐటీ విద్యార్థిని ఆత్మహత్య



వేంపల్లె మేజర్ న్యూస్: ఇడుపుల పాయ ట్రిపుల్ ఐటీ ప్రాంగణంలో ఉన్న ఒంగోలు క్యాంపస్‌లో పి–2 చదవు తున్న జమీషా ఖురేషీ (17) అనే విద్యార్థిని ఆత్మహత్య చేసుకొన్న సంఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. దీంతో ఇడుపుల పాయ, ఒంగోలు ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో విషాదం చోటు చేసుకుంది. ప్రకాశం జిల్లా చీరాల మండలం ఈపురు పాళెం గ్రామానికి చెందిన మగ్బుల్, నసీమా కుమార్తె జమీషాఖురేషి అనే అమ్మాయి ఒంగోలు ట్రిపుల్ ఐటీలో సీటు రావడంతో ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్నది. మంగళవారం రాత్రి బాత్రూంలో ఉన్న వాటర్ పైపుకు చున్నీతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసు కున్నట్లు సమాచారం తెలిసింది. మంగళవారం ఫైనల్ ఇయర్‌కు చెందిన ఓ విద్యార్థిని మొబైల్ ఫోన్ క్యాంటీన్ వద్ద పోయింది. మొబైల్ ఫోన్‌ను మృతి చెందిన అమ్మాయి తీసుకున్న విష యాన్ని ట్రిపుల్ ఐటీ అధికారులు గుర్తించి విద్యార్థిని మందలించారు దీంతో మనస్థాపం చెందిన విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తు న్నాయి. విద్యార్థిని స్టడీ అవర్స్‌కు రాక పోవడంతో, విద్యార్థిని వెతికినట్లు ట్రిపుల్ ఐటి అధికారులు తెలిపారు. రాత్రి 11 గంటలకు బాతురూంలో ఆత్మ హత్య చేసుకొన్న విషయం బయట పడడంతో విద్యార్థులు, సిబ్బంది ట్రిపుల్ ఐటీ అధికారులకు సమాచారం ఇవ్వడంతో ఇడుపులపాయలోని ఆసుపత్రికి తరలించారు. అప్పటికే విద్యార్థి జమీషా ఖురేషీ మృతి చెందినట్లు తెలిపారు. విద్యార్థి మృతి చెందిన విషయాన్ని తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చినట్లు అధికారులు తెలిపారు. విద్యార్థిని ఆత్మహత్య చేసుకొన్న సంఘటన తెలుసు కున్న పులివెందుల డిఎస్పీ మురళి నాయక్ వేంపల్లె ఆసుపత్రికి వచ్చి విద్యార్థి మృతదేహాన్ని పరిశీలించడంతో పాటు మృతిరాలి తల్లిదండ్రులను, ట్రిపుల్ ఐటీ అధికారులను, విద్యార్థులను ఘటనపై విచారించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని తల్లిదండ్రులకు అప్పగించారు. విద్యార్థిని తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆర్కేవ్యాలీ ఎస్ఐ రంగారావు తెలిపారు.

## శ్రీకృష్ణ దేవరాయలకు పట్టాభిషేక మహోత్సవ కార్యక్రమం



పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల పట్టణ బలిజసంఘం ఆధ్వర్యంలో బుధవారం శ్రీశ్రీశ్రీ కృష్ణదేవ రాయల వారి పట్టాభిషేకం మహోత్సవ కార్యక్రమం బుధ వారం బలిజ సంఘం అధ్యక్షుడు గూడూరు ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పాత పచాయితీ కార్యాలయం వద్ద ఉన్న శ్రీకృష్ణ దేవరాయల విగ్రహం వద్దకు చేరుకొని, శ్రీకృష్ణదేవరాయల విగ్రహము నకు పూలమాలలు వేసి పట్టాభిషేక కార్యక్రమంను బలిజ సంఘీయులందరు కలసి ఘనంగా నిర్వహించారు..ఈ కార్యక్రమమునకు బలిజ సంఘీయులందరూ హాజరై జయహో శ్రీకృష్ణ దేవరాయ అంటూ విజయనినాదాలు చేస్తూ ఆయన విజయాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో బలిజ సంఘం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేతన్న నేస్తం కొనసాగించాలి

బడిగింజలు చంద్రమౌళి



జమ్మలమడుగు మేజర్ న్యూస్ : 10 వ జాతీయ చేనేత దినోత్సవ సందర్భంగా వైఎస్ఆర్ జిల్లా జమ్మలమడుగు పట్టణం మూడు రోడ్ల కూడలిలోని జమ్మలమడుగు తొలి శాసన సభ్యులు కుండా రామ య్య విగ్రహానికి పూల మాల వేసి చేనేతలకు, ప్రజలకు జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన బడిగించల చంద్రమౌళి జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు. ఈ సందర్భంగా బడిగించల చంద్రమౌళి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇచ్చిన నేతన్న నేస్తం కొనసాగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దేశంలో వ్యవసాయ రంగం తర్వాత రెండవ అతిపెద్ద రంగం చేనేత రంగం. రాష్ట్ర జనాభాలో 10 శాతం దేశ జనాభాలో 20శాతం మంది చేనేత కార్మి కులు ఉన్నారన్నారు. చేనేతలు నేసిన చీరలు భారతీయ సంస్కృతి సాంప్ర దాయలను ఉట్టిపడే విధంగా ఉంటాయి అనడంలో ఏటువంటి సందేహం లేదన్నారు. విదేశీయులు సైతం భారతీయ సంస్కృతి సాంప్రదాయ లను మెచ్చి పోటీ పడి వారు కూడా నేతన్న నేసిన చీరలు ధరించి భారతీయ సంప్ర దాయాలను కట్టుబాట్లను పాటిస్తున్నారన్నారు. ధర్మవరం, వెంకటగిరి, మంగళగిరి, సిరిసిల్ల, దుబ్బాక (గొల్లభామ చీరలు) ఉప్పాడ, మాధవరం, యాడికి, పోచంపల్లి, కంచి, బెనారస్, నీరుగట్టుపల్లి, వేపరాలలో నేసిన చీరలు ప్రపంచ ప్రఖ్యాతి గాంచాయన్నారు. త్వరలో నేతన్న విగ్రహ ఏర్పాటుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ భీమునిపల్లి రామయ్య, చింతలపల్లి రాఘవేంద్ర జెవివి ప్రెసిడెంట్,సిలివేరి శ్రీను, కంభం ఓబుల కొండు, కుండా శంకరయ్య, పుల్లగుర చౌడయ్య , పూజారి రాఘవేంద్ర, వులు సాల వెంకట రాముడు శిలివేరి దాసు,బడిగించల నరసింహులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ సత్కరించిన టిడిపి నాయకులు



కాశినాయన మేజర్ న్యూస్: కాశినాయన మండలం నూతన తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన బాల నరసింహులును టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు మురుకుటి గురివిరెడ్డి, తెలుగు యువత మం డల అధ్యక్షుడు పంగా రవీంద్రా రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ విజయ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం తహసిల్దార్‌తో టిడిపి నాయకులు సమావేశమై ప్రజలు మెచ్చే విధముగా సేవలు అందిం చాలని మండలంలో పేదలకు సంబంధించి ఎన్నో భూ సమస్యలు ఉన్నాయని, వాటిని కచ్చితంగా న్యాయబద్ధంగా పరిశీలించి పరిష్కరించాలని, ఐదేళ్లుగా భూ సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయని, ప్రజల నుంచి వచ్చే ప్రతి సమస్యను క్షేత్ర స్థాయిలో పరిశీలించి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. అనంతరం ఎంపీడీవో కార్యాల యానికి వెళ్లి ఎంపీడీవో మధుసూదన్ రెడ్డితో సమావేశమై మండలంలోని పలు సమస్యలపై ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లారు. వాటిని పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయ కులు కోడిగుడ్లపాడు సర్పంచ్ సోమేశుల బాలగురయ్య, వెంకట్రామిరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, రోహిత్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ పంటలలో పాటించవలసిన పద్ధతులపై అవగాహన



పులివెందుల మేజర్ న్యూస్ ఏడిఏ పులివెందుల కార్యాలయం మార్కెట యార్డ్ నందు ప్రస్తుతం సాగులోఉన్న వివిధ రకాల పంటలలో ఉన్న సమస్యలు, పరిష్కారాలు గురించి ప్రకృతి వ్యవసాయంలో వివిధ పంటలలో పాటించవలసిన పద్ధతులు గురించి, భూసారా పరీక్షధారంగా పోషకాలు ఎలా ఇవ్వాలి అని వివరించారు, ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో పంట యాజమాన్య పద్దతతుల గురించి, ప్రస్తుత పంటలలో పురుగు ఉదృతి ఎక్కువగా వుండి, పంట నష్టం జరిగే పరిస్థితులు ఉంటే అప్పుడు పురుగుమందులు పిచి కారీకి వెళ్ళాలి. జాస్సిడ్స్, పచ్చదోమ, తామరాపురుగులు, తెల్లదోమ నివా రణకు తీయోమెతోక్సమ్ 0.4 గ్రాము లీటర్ నీటికి లేదా డిఫెంతురియన్ 1.5గ్రాము లేదా ఫిప్రోనిల్ 2 యం.ల్ లేదా ఫ్లోనికామిడ 2 గ్రాము లేదా ఆఫీదోషిఫ్రెన్ 2 యం ఎల్ పిచికారీ చేసి అదుపులో ఉంచుకోవచ్చు, వరి ప్రస్తుతం నారుమది నాట్లువేసే దశలో ఉంది ఇప్పుడు కాండం తోలుచు పురు గు ఆకుచ్చుట్టుపురుగు నివారణకు కారబోఫురాన్ 3జి గుళికలు లేదా కార్తపహైడ్రోక్లోరైడ్ గుళికలు వేసి, వరిలో అగ్గితేగులు నివారణ త్రిసైక్లెజోలు 0.8 గ్రాము లేదా టెబుకానాజోలు 1 యంయల్ వరిలో నల్లి, సుడిదోమ నివారణకు మొదట కాలి బాటలు తూర్పు పడమర దిక్కున తీయాలి. ఇంకా ఉధృతి ఎక్కువ ఉన్నట్లయితే ఇమిడాక్లోప్రిడ్ 0.4 యంయల్ లేదా పైమెట్రిజోన్ 0.6 గ్రాము లేదా భూప్రొఫెజైన్ 2యం.యల్ పిచికారీ చేసి అదుపులో ఉంచుకోవచ్చు. మినిము, పెసులు సాగులో పూతలో పురుగు ఉధృతి నివారణ చర్యలు, చెప్పట్టాలని వివరించారు. కొర్ర రకాలు గురించి వివరించారు. రోజు పొలాలు పరిశీలించి రైతు సేవకేంద్రం పరిధిలో ఉన్న సమస్యలు మా దృష్టికి తీసుకువచ్చి రైతులకు అండగా ఉండాలని తెలియ జేశారు. కార్యక్రమంలో డిఎఒ ఆఫీస్ ఎడిఎడి రమణారెడ్డి, కేవీకే శాస్త్రవేతలు సాయి మహేశ్వరి, ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ అంకయ్య, పులివెందుల ఎడిఎ ప్రభాకర్ రెడ్డి, ఎఒలు సునీల్ కుమార్‌రెడ్డి, నాఫభూషణంరెడ్డి, చెన్నారెడ్డి, నాగలక్ష్మి, రమేష్, రాజేంద్రప్రసాద్, నావంతబాబు హాజరయ్యారు.

## వీఆర్ఏలకు పనికి తగ్గ వేతనాలు అందించాలి

రాష్ట్ర అధ్యక్షుడు జి. ధైర్యం



తొండూరు మేజర్ న్యూస్ వీఆర్ఏలకు పనికి తగ్గ వేతనాలు అందక అనేక సమస్యలతో కొట్టుమిట్లాడుతున్నారు. వారికి ఇరవై వేలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు జి ధైర్యం తెలిపార్ను బుధవారం నూతన ఎమ్మార్వో ను బి రామచంద్రుడు కలసి వినతిపత్రం అందజేశార్ను అరవై ఏళ్ల కు పైబడిన వారు విధుల్లో ఉండడంతో ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. అలాంటి వారికి కుటుంబ సభ్యులల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ఆయన కోరారు. డిప్యూటీ తాహసిల్దార్ పి రామకృష్ణారెడ్డి మండల సర్వేయర్ గడ్డం గంగాధర కార్యక్రమంలో జిల్లా కడప జిల్లా అధ్యక్షుడు డిప్యూటీ తాహసిల్దార్ పి రామకృష్ణారెడ్డి మండల సర్వేయర్ గడ్డం గంగాధర షేక్ టోపీవల్లి రాష్ట్ర కమిటీ సభ్యుడు బి సుధాకర్ తొండూరు మాజీ మండల అధ్యక్షులు బాబు వీఆర్ఏ లు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నార్ను

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

ఎస్సై లక్ష్మీనారాయణ





తొండూరు మేజర్ న్యూస్ సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉంటూనే డయల్-100పై అవగాహన కలిగి ఉండాలని తొండూరు ఎస్ఐ లక్ష్మీనారాయణ ప్రజలకు సూచిం చారు. ఏదైనా సమస్య ఎదురైనప్పుడు పోలీసుల సాయం పొందాల్సి వస్తే, వెంటనే డయల్-100కు కాల్ చేయాలని చెప్పారు. స్థానిక పోలిస్ స్టేషన్ లో బుధవారం విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అపరిచితుల నుంచి ఎస్ఎంఎస్,ఈ మెయిల్,వాట్సప్‌ల ద్వారా వచ్చే బ్లూ కలర్ లింక్స్‌ను క్లిక్ చేస్తే, మీ మొబైల్ లోని డేటా మొత్తం సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి పోతుందని హెచ్చరించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930కు కాల్ చేయాలన్నారు.

## ప్రజలకు హానికరమైన కెమికల్ ఫ్యాక్టరీని తొలగించాలి : డివైఫ్ఐ



జమ్మలమడుగు రూరల్ మేజర్ న్యూస్ ఆగష్టు7: జమ్మలమడుగు రెవెన్యూ డివిజన్ ముద్దనూరు మండలంలోని పెద్ద దూద్యాల గ్రామం నందు వున్న జి ఎం ఈ సి ఓ సర్వీసెస్ ఎల్ ఎల్ పి కెమికల్ ఫ్యాక్టరీ వలన ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురు అవుతున్నాయని, ప్రజలు అనారోగ్యాల పాలు అవుతున్నారని హానికరమైన కెమికల్ ఫ్యాక్టరీని ప్రభుత్వం,అధికారులు స్పందించి తొలగించాలని ప్రజల ప్రాణాలు కాపాడాలని డివైఎఫ్ఐ జిల్లా కార్య దర్శి వీరనాల శివకుమార్ తెలిపారు. బుధవారం నాడు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జమ్మలమడుగులోని ఆర్డీవో కార్యాలయంలో ఇన్చార్జి ఆర్డీవో శాంతమ్మకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ ముద్దనూరు మండలంలోని పెద్దదుద్యాల గ్రామం ప్రజలు హానికరమైన కెమి కల్ ఫ్యక్తరిని తొలగించాలని కొద్ది రోజులుగా నిరసన దీక్షలు చేస్తున్నారు అన్నారు.ఈ కెమికల్ ఫ్యాక్టరీ నుంచి వచ్చే వ్యర్థాలు,రసాయనాలు చుట్టుప్రక్కల రైతుల భూములులో కలవడం చేత పంటలు పండక భూములు ఎండి పోతు న్నాయని అక్కడి గ్రామ రైతులు,ప్రజలు తెలుపుతున్నారు అన్నారు. ప్రధానంగా ఈ కంపెనీ వేస్టూ పదార్థాల వల్ల తయారు చేసే రసాయనాన్ని ఎర్రగుంట్ల దగ్గర వున్న భారతీ సిమెంట్ ఫ్యాక్టరీకి తరలిస్తున్నారు అన్నారు. భవిష్యత్‌లో ఎలాంటి హానికరమైన,ప్రమాదకరమైన ఫ్యాక్టరీ వలన ఆ గ్రామ ప్రజలకు ప్రమాదకరమైన వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు.ఇప్పటికే కొంతమంది విష వాయువు కారణంగా రోగాలబారిని పడ్డారు అన్నారు.కావున ప్రభుత్వం మారింది,అధికారులు మారారు ఇప్పటికైనా పెద్ద దుద్యాల గ్రామ ప్రజల మొర అలకించాలని కోరుతున్నాము అన్నారు.తక్షణమే ఫ్యాక్టరీనీ అక్కడి నుండి తొలగించి ప్రజల ప్రణాలు, రైతుల భూములు కాపాడాలనిలేని పక్షంలో డివైఫ్ఐగా కలిసొచ్చే అన్నీ రాజకీయ పక్షాలను కలుపుకొని జిల్లావ్యాప్తంగా ఉద్యమం చేస్తామన్నారు. కార్యక్రమంలో పట్టణ సహాయ కార్యదర్శి మహేష్, నాయకులు ముని, శంకర్ పాల్గొన్నారు.

## నేడు ఎస్ఎఫ్ఐ జిల్లా ప్లీనరీ సమావేశం

ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ నేటి నుండి కడప నగరంలో నిర్వహించనున్న ఎస్ఎఫ్ఐ జిల్లా ప్లీనరీ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఎస్.ఎఫ్.ఐ పట్టణ అధ్యక్షుడు శ్రీహరి, కార్యదర్శి సురేష్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక పట్టణంలోని స్థానిక భావన జూనియర్ కళాశాలలో విద్యార్థులతో కలిసి జిల్లా ప్లీనరీ సమావేశం కరపత్రాలు వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభు త్వ విద్యా సంస్థలలో అనేక సమస్యలు ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కరిం చాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, గత ప్రభుత్వం తీసుకువచ్చిన జీఓ నెంబర్ 117, 77 లను వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం మూసివేసిన సంక్షేమ హాస్టల్స్ ని వెంటనే తిరిగి ప్రారంభించాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పథకాన్ని తిరిగి ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యల పరిష్కరం కోసం, ప్రభుత్వ విద్యారంగ బలోపేతం కోసం రాబోవు రోజుల్లో పోరాటాలు చేసేందుకు ఆగస్టు, 8వ తేదీన కడప నగరంలో నిర్వహించనున్న ఎస్ఎఫ్ఐ జిల్లా ప్లీనరీ సమావేశాన్ని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శీను, భాస్కర్, అభినయ్ పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని రక్షించేందుకు మట్టి వినాయకుడిని పూజిద్దాం



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ మట్టి వినాయకుడిని పూజించి, పర్యావరణాన్ని రక్షించే బాధ్యత తీసుకుందామని మున్సిపల్ చైర్మన్ డా.వర ప్రసాద్, అర్బన్ సీఐ శంకర్ రెడ్డి పిలుపునిచ్చారు బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మట్టి వినాయక విగ్రహాలను పూజిద్దాం అనే పోస్టర్లను వారు మున్సిపల్ కమిషనర్ రమణా రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక చవితి పండుగను పర్యావరణానికి అనుకూలంగా జరుపుకుందామని, చెరువులు జల వనరులకు నష్టం కలిగించే వ్యర్థ పదార్థాల వినియోగాన్ని తగ్గిద్దామని వారు తెలిపారు. వినాయక విగ్రహాలు తయారీలో కృతిమ రంగులు, విష పదార్థాల వినియోగం వలన జల వనరులు కాలుష్యానికి గురవుతాయన్నారు. మట్టి విగ్రహాన్ని పూజించి పర్యావరణాన్ని రక్షించుకుందామని పిలుపు నిచ్చారు.

# రోడ్డు భద్రతపై దాల్మియా భారత్ ఫౌండేషన్ అవగాహన

కడప వేదికగా అవగాహన ర్యాలీ.
సీఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా 2 వందల హెల్మెట్ల పంపిణీ..




జమ్మలమడుగు మేజర్‌న్యూస్: సామాజిక భద్రతను పెంపొందించడం తో పాటు దీని పైన అవగాహన కల్పించడం కోసం కడప వేదికగా దాల్మి యా భారత్ లిమిటెడ్ (డీబీఎఫ్) ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన ర్యాలీని నిర్వహించారు. దాల్మియా భారత్ లిమిటెడ్‌కు చెందిన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్)లో భాగంగా నిర్వహించిన ఈ ర్యాలీ కలెక్టరేట్ నుంచి కోటిరెడ్డి సర్కిల్ వరకు 2 కిలోమీటర్ల మేర జరిగింది. ఈ ర్యాలీలో స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని ద్విచక్ర వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడమే కాకుండా ప్రమాదంలో రక్షణనిచ్చే 200 క్రాష్ హెల్మెట్లను స్థానికంగా డ్రైవింగ్ లైసెన్సులు కలిగిన వ్యక్తులకు పంపిణీ చేశారు. కడప ప్లాంట్‌లోని సీఎస్ఆర్ బృందం 100 హెల్మెట్లను కడప జిల్లా కలెక్టర్‌కు అందించగా, మిగిలిన హెల్మెట్లను పొరుగు గ్రామాలలోని అర్హులైన వారికి పంపిణీ చేశారు. భద్రతకు సంబంధించిన పలు అంశాలపైన అవగాహన కల్పిస్తూ, సంబంధిత సమాచారంతో కూడిన కరపత్రాలు, మెటీరియల్‌లను పంపిణీ చేశారు. ఈ ర్యాలీ...క్రమంగా పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో భద్రతా సంరక్షణ కోసం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను ప్రతిస్పందిస్తుంది. ఈ విషయంలో హైకోర్ట్ ఆందోళన వ్యక్తం చేయడంతో పాటు జిల్లా కలెక్టరేట్ ద్వారా దిద్దుబాటు చర్యలకు పిలుపునిచ్చింది. ఈ అవగాహన ర్యాలీ గురించి కడప యూనిట్ హెడ్ ముఖేష్ కుమార్ సిన్హా మాట్లాడుతూ.., సామాజిక బాధ్యతగా నిర్వహించిన తమ ప్రయత్నం సమా జ భద్రత, బాధ్యతాయుతమైన పౌరుల పట్ల కొనసాగుతున్న వారి అంకిత భావాన్ని ప్రతిబింబిస్తుందని తెలిపారు. ప్రభావవంతమైన కార్యక్రమాన్ని నిర్వహించాలనే లక్ష్యంలో భాగంగా రోడ్డు భద్రత గురించి అవగాహన పెంచడంతో పాటుగా అత్యవసర పరిస్థితుల్లో రక్షణనిచ్చే హెల్మెట్లను అందించామని అన్నారు. సురక్షితమైన ప్రయాణ నియమాలను ప్రోత్సహించడానికి, అందరికీ సురక్షితమైన వాతావరణాన్ని అందించడానికి స్థానిక అధికారులు, కమ్యూనిటీ సభ్యులు సైతం సహకరించడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువకులు, సంస్థ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# చేనేతకు ఆదరణ కావాలి



కడప వైవీయూ మేజర్‌న్యూస్: అందరూ చేనేత వస్త్రాలని కనీసం వారంలో ఒక సారైన ధరించాలని, భారత దేశ సంస్కృతి సంప్ర దాయ లను ప్రతిష్టను ఇనుమడింపచేసేది, ధరిస్తే హుందాతనం వచ్చేది చేనేత తోనేనని యోగి వేమన విశ్వవిద్యాలయం , లలిత కళా విభాగం అధిపతి డా. కోట మృత్యుంజయ రావు అన్నారు. బుధవారం చేనేత దినోత్సవం సం దర్భంగా విభాగంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భం గా విజయ నగర కాలంలో ఫ్యాషన్ - చేనేత అన్న అంశం పై పవర్ పాయింట్ ప్రెజెం టేషన్ చేసి విద్యార్థులకి చేనేత వస్త్రాల పట్ల విస్తృత అవగాహన కల్పించారు. అంతేకాక రాష్ట్ర ప్రభుత్వం నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ సంస్థ ని మన రాష్ట్రం లో నెలకొల్పి తద్వారా పరిశోధనలు తో చేనేత పరిశ్రమ ను మరింత పటిష్టం చేయాలి అని, చేనేత కారులు జీవితాలు లో వెలుగులు నిండాలి అని అన్నారు. ముఖ్యం గా యువత చేనేత ను ధరిం చాలని అపుడే చేనేత వస్త్రాలకి డిమాండ్ పెంచినట్లు అవుతుందని. ప్రభు త్వాల కృషితో. పాటూ ప్రజలు కూడా సహకారం అందించి దేశ సంస్కృ తిలో మమేకం అయిన చేనేత కళాకారులను పరిశ్రమలను రక్షించు కోవా లని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం లో అధ్యాపకులు వెంకటేష్ , చినరాయుడు, ఈ రెప్ప,వాసవి , చంటి సూరి ,విద్యార్థులు పాల్గొన్నారు.

# పర్యాటక కేంద్రాల అభివృద్దే ధ్యేయం

హార్సిలీ హిల్స్ పై ప్రత్యేక దృష్టి...
-జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి.



బి. కొత్తకోట, మేజర్‌న్యూస్ : ప్రముఖ పర్యాటక కేంద్రం హార్సిలీ హిల్స్ లో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేం ద్రన్ సందర్శించారు. బుధవారం పర్యాటక కేంద్రం హార్సిలీ హిల్స్ లో పలు ప్రాంతాలను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయుటకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని, ఈ రంగంలో ఎన్నో ఉపాధి అవకాశాలు ఉన్నాయన్నారు. బి. కొత్తకోట మండలంలోని హార్సిలీ హిల్స్ కు పర్యాటకంలో ఒక ప్రత్యేక స్థానం ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజయవాడలో ఈనెల 5న జరిగిన కలెక్టర్ల సదస్సులో పర్యాటక శాఖ పై కలెక్టర్లు అందరూ ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఆయన ఆదేశాల మేరకు హార్సిలీ హిల్స్ ను ఒక పర్యాటక హబ్ గా తయారు చేయబోతున్నామన్నారు. హార్సిలీ హిల్స్ లో ఏడు నక్షత్రాల హోటల్ ను ప్రభుత్వ మరియు ప్రైవేటు భాగస్వామ్యంతో ఒబెరాయ్ గ్రూప్ ఆఫ్ హోటల్స్ వారు నిర్మాణం చేయుటకు భూమిని పర్యాటక శాఖకు ప్రభుత్వం కేటాయించిందన్నారు. ఈ నేపథ్యంలో ఈ హోటల్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయుటకు గాను సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ భూమిని పరిశీలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘా స్వరూప్, జిల్లా పర్యాటక శాఖ అధికారి నాగభూషణం, ఏడి సర్వే జయరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# స్ఫూర్తిదాయకం మానవతా సేవలు

స్వచ్ఛంద సంస్థలకు చేయూత అందిస్తాం
సబ్ కలెక్టర్ వైకోమా నిధియా దేవి



రాజంపేట, మేజర్ న్యూస్ : సమాజ శ్రేయస్సు కోసం మానవతా సేవా సంస్థ చేస్తున్న సేవలు స్ఫూర్తిదాయకమని సబ్ కలెక్టర్ వైకోమ నిధియా దేవి అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలోని మన్నూరులో నూతనంగా నిర్మిం చిన షెడ్డును ముఖ్య అతిథి గా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ రాజంపేటలో గత కొంతకాలంగా మానవతా సేవా సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలను గురించి తెలుసుకోవడం జరిగిందని, మంచి సేవలు అందిస్తున్నారని, అధ్యక్ష కార్యదర్శులను అభినందించారు. తాను కూడా తమ దగ్గర్లో ఉన్న లైబ్రరీలో చదువుకొని ఇలాంటి మంచి స్థితికి వచ్చానని, రానున్న రోజుల్లో మరెన్నో సేవా కార్యక్ర మాలు నిర్వహించాలని సభ్యులను కోరారు.ఈ సందర్భంగా భవన నిర్మా ణానికి ముఖ్య కారకులు సాయి, పోకల ప్రభాకర్ ని సబ్ కలెక్టర్ చేతుల మీదుగా సన్మానించారు. అనంతరం పేద విద్యార్థిని సుప్రియ పాలిటెక్నిక్ కళాశాల ఫీజు రూ 4700 లను వారి కుటుంబ సభ్యులకు సబ్ కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మానవతా సేవా సంస్థ కార్యదర్శి నందకిషోర్, సంస్థ జాతీయ నియంత్రణ కమిటీ డైరెక్టర్ రామాంజనేయ రెడ్డి, రాటాల గోపి, కోశాధికారి రామచంద్రయ్య నాయుడు, కాకర్ల రాముడు, పతకమూరి వెంకట రమణ, తుంగా రమణా రెడ్డి, అబ్దు ల్లా, చంగయ్య, నాగేంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ మహాలక్ష్మి దేవాలయం వార్షికోత్సవానికి బత్యాలకి ఆహ్వానం



రైల్వే కోడూరు, మేజర్‌న్యూస్ : రైల్వేకోడూరు నియోజకవర్గం ఓబుల వారిపల్లి మండలం శేషక్కగారిపల్లి గ్రామంలో ఉన్న శ్రీ మహాలక్ష్మి దేవి ఆలయంలో ఈ నెల 16వ తేదీ జరగనున్న నాల్గవ వార్షికోత్సవానికి ఆలయ కమిటీ సభ్యులు మరియు శేషక్కగారిపల్లి గ్రామ ప్రజలు బుధవారం నాడు మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయుడుని కోడూరు లోని ఆయన నివాసం నందు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు పూలమాలలతో ఘనంగా సత్కరించి శ్రీ లక్ష్మీదేవి అమ్మవారి 4వ వార్షికోత్సవానికి ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికను అందజేశా రు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నేతలు ఇంకా శేషక్కగారిపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను ధరించి అభివృద్ధికి పాటుపడాలి

(మొదటి పేజీ తరువాయి)

అందిస్తామని చేనేతల వెన్నంటే ఉంటామని చెప్పారుయూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ లక్ష్మీ తులసి మాట్లాడుతూ చేనేతలకు తమ బ్యాంకు తరపున రుణాల అందించడం ఎంతో సంతోషించే విషయమని భవిష్యత్తులో చేనేతల అభివృద్ధికి పాటుపడతామని అన్నారుజాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చిన్నారులు చేసిన నృత్యాలు అందరిని అలరించాయి ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి చిన్నారులకు జ్ఞాపకాలు అందించి ఫోటోలు దిగారు.తద నంతరం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తరపున 300 మందికి మూడు కోట్ల రూపాయలను చేనేత కళాకారులకు వీవర్స్ ముద్ర రుణ వితరణ మెగా చెక్కును కలెక్టర్ చేతుల మీదుగా అందించడం జరిగింది.తొలుత జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా స్టేట్ గెస్ట్ హౌస్ వద్ద ర్యాలీని జండా ఊపి ప్రారంభిం చారు. అనంతరం ఈ ర్యాలీ స్టేట్ గెస్ట్ హౌస్ నుండి సాయిబాబా థియేటర్ మీదుగా ఏడు రోడ్ల కూడలి నుండి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ మీదుగా వెళ్లి గాంధీ విగ్రహం వద్దకు చేరుకొంది. జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా చేనేత మరియు జౌళీ శాఖ అధికారి నాగరాజరావు, ఎల్ డి ఎం జనార్ధన్ రావు, జిల్లా సహకార అధికారి సుభాషిని, సాంఘిక సంక్షేమ శాఖ డిడి సరస్వతి ఇతర జిల్లా అధికారులు చేనేత కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలే పిల్లలకు ఆరోగ్యం




పుల్లంపేట, మేజర్ న్యూస్: తల్లిపాలే పిల్లలకు మంచి ఆరోగ్యాన్నిస్తుం దని అంగన్వాడి సూపర్వైజర్ నిర్మ లాదేవి, మణెమ్మ తెలియ జేశారు. బుధవారం పుల్లం పేట మండలం, జాగువా రిపల్లి పంచాయితీ, ప్రకాష్ నగర్ కాలనీ గ్రామం నందు తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ నిర్మలదేవి మాట్లా డుతూ తల్లి పాలు బిడ్డకు మొదటి వ్యాధినిరోధక టీకా అని,బిడ్డ కు 6నెల లు వచ్చేంత వరకు పూర్తిగా తల్లి పాలు మాత్రమే ఇవ్వాలని ,తల్లి పాలలో 50 శాతం ఐరన్ ఉంటుందని,మన భారత దేశంలో 37 శాతం పిల్లలు మాత్రమే 6 నెలలు వరకు తల్లి పాలు త్రాగుతున్నారనీ, పిల్లలకు తల్లిపాలు ఇవ్వకపోవడం వలన 20వేల వరకు తల్లుల మరణాలు సంభవిస్తున్నాయి, కాబట్టి తల్లి పాలు బిడ్డకు కచ్చితంగా ఇవ్వాలని, తల్లులకు, గర్భిణీలకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యురాలు శివ లక్ష్మి, రజియా, అంగన్వాడీ టీచర్స్ రోజా, ఆశలత, శ్రీదేవి, రమాదేవి, శ్రీలత, జయలక్ష్మి, అంగన్వాడీ హెల్పెర్ మేడలమ్మ, అంజనమ్మ, ఏఎన్ఎం నాగరాణి,సోని, ఆశ వర్కర్ సునీత గర్భవతులు,బాలింతలు, పిల్లలు పాల్గొనడం జరిగింది.

# కడప నగరంలో అదనపు కమిషనర్ రాజేష్ చంద్రం మార్నింగ్ విజిట్

కడప ఐటిఐ సర్కిల్ మేజర్ న్యూస్: కడప నగరంలో బుధవారం అదనపు కమిషనర్ రాజేష్ చంద్రం మార్నింగ్ విజిట్ చేశారు. ఇందులో భాగంగా ఆయన రామరాజు పల్లి, వినాయక నగర్ సర్కిల్, అలంకార్ పల్లి మరియు డిస్టిక్ కోర్ట్ ప్రాంతాలను శానిటేషన్ విభాగ అధికారులు మరియు ఇంజనీరింగ్ బాగా అధికారులతో కలిసి పరిశీలించారు. నిన్నటి దినం కురిసినటువంటి వర్షపు కారణము వలన కడప నగరం నందు పలు ప్రాంతాల వద్ద నీరు నిలువ ఉండడం గమనించిన కమిషనర్ గారు తక్షణమే వాటిని తొలగించు చర్యల్లో భాగంగా రామరాజు పల్లి నందు ఉన్నటువంటి పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడుతూ కాలవలనందు ఫీల్డ్ ను తక్షణమే తొలగిస్తూ అక్కడి ఉన్నటువంటి నీరు నిలవలను సజావుగా వేలుటకు తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా అక్కడ సిబ్బందికి ఆదేశించారు. అనంతరం వినాయక నగర్ సర్కిల్ వద్ద గల్వర్ ద్వారా నీటిని తొలగించాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా సానిటరీ ఇన్స్పెక్టర్ వారికి ఆదేశించారు. ఆలంకార్న్ పల్లి వద్ద చెత్త పాయింట్లు ఎప్పటికప్పుడు శుభ్రం చేసేలా చర్యలు తీసుకోవాల్సిందిగా మెయిన్ రోడ్ స్లీపింగ్ అనంతరం వీధులను చెత్తను శుభ్రం చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులకు ఆదేశిస్తూ వంద శాతం ఇంటింటి చెత్త స్వీకరణ జరిగేలా చర్యలు తీసుకోవాలని మెయిన్ రోడ్స్ నందు ఉన్నటువంటి



చెత్త పాయింట్లు ఎప్పటికప్పుడు శుభ్రం చేసేలా చర్యలు తీసుకోవాల్సిందిగా శానిటేషన్ విభాగ అధికారులకు ఆదేశించారు. డిస్టిక్ కోర్టు వద్ద వర్షపు నీరు నిలువ ఉండడం గమనించిన కమిషనర్ గారు తక్షణమే గల్వర్ ద్వారా ఆ యొక్క నీటిని తొలగించాలని అక్కడికి వచ్చు వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా శానిటేషన్ విభాగ అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ కే రాకేష్ చంద్రం, హెల్త్ ఆఫీసర్ చంద్రశేఖర్, శానిటరీ ఇన్స్పెక్టర్లు, నగరపాలక సిబ్బంది పాల్గొన్నారు.

## తహసిల్దార్‌గా మహబూబ్ చాంద్ బాధ్యతలు



రాజంపేట, మేజర్‌న్యూస్: రాజంపేట తహసీల్దారుగా బుధవారం మహబూబ్ చాంద్ బాధ్యతలు స్వీకరించారు. తహసిల్దార్‌కు డిప్యూటీ తహసిల్దార్ హరిత , సయ్యద్ భాష,ఆర్.ఐ రాజేష్ లతో పాటు వీఆర్వో జగదీష్, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. రాజంపేట మండల వ్యాప్తంగా ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా రెవిన్యూ సిబ్బంది కృషి చేసే విధంగా చర్యలు తీసుకుంటానని తెలిపారు. ప్రజలు వారి సమస్యలను తెలియజేయవచ్చని వెల్లడించారు.

## పెండ్లిమరి తాసిల్దారుగా బాధ్యతలు చేపట్టిన అనురాధ



పెండ్లీమర్రి, మేజర్‌న్యూస్ : పెండ్లిమరి నూతన తాసిల్దారుగా గురువారం బాధ్యతలు స్వీకరించిన అనురాధ, ఆమె మైదుకూరు తాసిల్దారుగా పనిచేస్తూ పెండ్లిమరికి తాసిల్దార్‌గా బదిలీపై వచ్చారు, ఆమె మాట్లాడుతూ మండలంలోని ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తానన్నారు. ఏవైనా సమస్యలుంటే నా వద్దకు వచ్చి తెలుపవచ్చని సిబ్బంది సహకారంతో ప్రజలకు అందుబాటులో ఉండి పని చేస్తానని తెలిపారు..ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## సాగైనా పంటలకు ఊపిరి పోసిన వర్షం



రాజుపాళెం, మేజర్‌న్యూస్: ఈ మధ్యకాలంలో సాగైనా పత్తి,మినుము పంటలకు గత రాత్రి కురిసిన వర్షంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు జమ్మలమడుగు డివిజన్ స్థాయిలో రాజుపాళెం మండలంలో 54.6 మిమి వర్షపాతం అత్యధికంగా నమోదయింది.పక్క మండలం అయిన పెద్దమడియంలో అతి స్వల్పంగా 2.8మిమివర్షపాతం కురిసింది.ఇప్పటికే మండల కేంద్రమైన రాజుపాళెంలో కొంతమేర పత్తి పంట సాగు అయింది.ఈ పంట సాగుకు వర్షం లేకపోవడంతో కొంతమంది రైతులు నీటి తడలను అందించారు.ఇంకా కొన్ని గ్రామాల్లో మినుము పంట కూడా సాగు చేశారు. ఈ వర్షంతో ఆ పంటలకు ప్రయోజనం చేకూరింది ముందుగానే పత్తి సాగు కోసం సాళ్లు సిద్ధం చేసుకుని వర్షం కోసం ఎదురు చూస్తున్న కొర్రపాడు గ్రామ రైతులు వర్షం కురవడంతో బుధవారం పత్తి విత్తనాలు నాటారు.అయితే ఈ వర్షం మండలంలో కొన్ని గ్రామాల్లో ఎక్కువగా మరికొన్ని గ్రామాల్లో అతి తక్కువ వర్షపాతం నమోదయింది. ఈ వర్షంతో ఇంకా కొంతమంది రైతులు పత్తి సాగు చేసేందుకు సిద్ధంగా ఉన్నారు.

# రాజంపేట ఏరియా ఆసుపత్రి సమస్యలపై దృష్టి సారించండి

### ఆరోగ్య మంత్రికి పోతుగుంట విజ్ఞప్తి



రాజంపేట, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య శాఖ కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి వై సత్య కుమార్ ని విజయవాడలోని వారి క్యాంపు కార్యాలయంలో రాజంపేట ఏరియా ఆసుపత్రికి సంబంధించి సమస్యలపై బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతుగుంట రమేష్ నాయుడు వినతి పత్రం అందజేసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజంపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి 100 పడకల ఆసుపత్రిక అప్గ్రేడ్ అయినా కూడా గతంలో ఉన్న 50 పడకల ఆసుపత్రికి కావాల్సిన మౌలిక వసతులు ఉన్నాయని, డాక్టర్లు ఇతర సిబ్బంది ఉన్నారని, 100 పడకలకు కావలసిన మౌలిక సదుపాయాలు మరియు సిబ్బంది లేరని వెంటనే వాటన్నిటిని కూడా పూర్తి చేయాలని, రాజంపేట ఏరియా ఆసుపత్రి బిల్డింగ్ పరంగా చాలా చక్కగా ఉన్నదని, కాకపోతే దాంట్లో మౌలిక వసతులైనటువంటి ఆపరేషన్ థియేటర్స్, టెక్నికల్ ల్యాబ్స్, పేథాలజీ ల్యాబ్, బ్లడ్ బ్యాంక్, డయాలసిస్ ఎక్విప్మెంట్, ఎక్స్రే స్కానర్ ఇతర అధునాతన సదుపాయాలన్నిటిని కల్పించాలని, అలాగే దానికి కావాల్సినంత డాక్టర్స్ ను, నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు ఇతర సిబ్బందిని కూడా ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా వారు మంత్రి ని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించి త్వరలోనే వస్తువులన్నీ కల్పిస్తానని ఆసుపత్రిని కూడా సందర్శిస్తామని చెప్పారు అని అన్నారు.

## మినీ గురుకులాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్



రైల్వే కోడూరు, మేజర్ న్యూస్:రాజంపేట సబ్ కలెక్టర్ వైకోమా నిధియా దేవి బుధవారం రైల్వేకోడూరు మండలం అనంతరాజుపేటలో ఉన్న మినీ గురుకులం బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గురుకులంలో ఉన్న వసతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా వసతి గృహాన్ని పరిశీలించి భోజనం తయారు చేసే గదిని, వంట సామాగ్రిని పరిశీలించారు. అలాగే చిన్నారులను అడిగి సమస్యలను ఏమైనా ఉన్నాయా, ఎలా చదువుతున్నారు, ఎలా చూసుకుంటున్నారని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు సంబంధించి వసతి గృహాలను మెరుగ్గా నిర్వహించాలని, ఇక్కడ ఉండి చదువుకునే ప్రతి విద్యార్థిని భవిష్యత్తులో ఉన్నత స్థితికి ఎదిగినప్పుడే ప్రభుత్వం యొక్క ఆలోచనలు ఆశయాలు నెరవేరుతాయి అని ఆమె తెలియజేశారు. అలాగే వసతి గృహంలో చేపట్టవలసిన చర్యలపై వసతి గృహం ఇన్చార్యులకు పలు సూచనలు సలహాలు అందించారు.

## వర్షపు నీరు నిల్వ లేకుండా చూడాలి

(మొదటి పేజీ తరువాయి)

మలేరియా విభాగ అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా అంబేద్కర్ సర్కిల్ వద్దను ఉన్నటువంటి మ్యాక్స్ షోరూం వద్ద సిల్క్ తొలగించు ప్రక్రియలను స్వయంగా పరిశీలిస్తూ ఆ యొక్క మార్గమున నీరు సజావుగా వెళ్ళుటకు తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా మలేరియా విభాగ అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ కే రాకేష్ చంద్రం, డి ఈ వేణుగోపాల్, ఏ ఈ భవన్ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, నగరపాలక సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ర్యాలీ

(మొదటి పేజీ తరువాయి)

అనే నినాదంతో ప్రజలందరూ చేనేత ఉత్పత్తులను ప్రోత్సహించాలన్నారు. దేశీయ పరిశ్రమలను ప్రోత్సహించడానికి ఆగస్టు 07,1905న స్వదేశీ ఉద్యమాన్ని ప్రారంభించడం జరిగిందని, ఆరోజును పురస్కరించుకొని 2015 నుంచి ప్రతి సంవత్సరం ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. చేనేత రంగం యొక్క ప్రాముఖ్యతను గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి మరియు చేనేత మీద ఆధారపడి జీవిస్తున్న ఎంతోమంది నేతన్నల సేవలను గుర్తించడం కోసం ఈరోజు 10వ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీని చేపట్టామన్నారు. అనంతరం కలెక్టరేట్లో చేనేత తో తయారుచేసిన మదనపల్లి సిల్క్ చీరలను అమ్మే స్టాల్ ను ప్రారంభించారు. మదనపల్లి సిల్క్ చీరలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు మరియు విస్తృత ప్రచారం చేయడం కోసం ఈ స్టాల్ ని ఏర్పాటు చేసినట్లుగా తెలిపారు. అనంతరం జిల్లా చేనేత మరియు వస్త్ర శాఖాధికారి శ్రీదేవి మాట్లాడుతూ చేనేత పరిశ్రమపై ఎన్నో కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని వారందరి సేవలను గుర్తించుకోవడానికి జాతీయ చేనేత దినోత్సవాన్ని జరుపుకుంటు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, జిల్లాలోని వివిధ చేనేత సంఘాలు, చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మూడేళ్ల క్రితం వదిలేశారు ఆస్తి కోసం మళ్ళీ వచ్చారు

### బాధితుడు చెన్న మల్లికార్జున రావు



కడప అర్బన్ మేజర్‌న్యూస్: మూడేళ్ల క్రితం తనను,తన కుమారుని వదిలి వెళ్లిపోయిన తన భార్య విజయలక్ష్మి, మరో కుమారుడు ఆస్తి కోసం మళ్ళీ వచ్చారని నగరంలోని కాసం శెట్టి నరసయ్య వీధికి చెందిన బాధితుడు చెన్న మల్లికార్జున రావు అన్నారు బుధవారం స్థానిక వైఎస్సార్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు తనకు భార్య ఇద్దరు కుమారులుండే వారని తెలిపారు అందులో పెద్ద కుమారుడు తనతోపాటు ఉన్నాడని చిన్న కుమారుడు మాత్రం తన తల్లి, భార్యతో కలిసి మూడేళ్ల క్రితం తమను వదిలేసి బెంగళూరులో స్థిరపడ్డారని చెప్పారు అయితే తాము ఓ ఇంటిని బాడుగకు ఇచ్చి జీవనోపాధి పొందుతున్నామని చెప్పారు ఇటీవల తన భార్య రెండో కుమారుడు వచ్చి ఆ ఇంట్లో బాడుగకు ఉన్న వ్యక్తులను ఖాళీ చేయాలని బెదిరించి కేసు పెట్టారని చెప్పారు ఎప్పుడో తమను వదిలేసి వెళ్ళిన వారు ఇప్పుడు అవసరం లేదని చెప్పారు న్యాయం చేయాలని ఎస్పీ కి కూడా పిర్యాదు చేయడం జరిగిందని చెప్పారు.

## తల్లిపాలు పిల్లలకు యాంటీవైరస్ లాంటివి



పుల్లంపేట, మేజర్ న్యూస్: తల్లిపాలు పిల్లలకు యాంటీ వైరస్‌ల పనిచేస్తాయని, వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అనారోగ్య సమస్యలు లేకుండా చేస్తాయని అంగన్వాడీ సూపర్వైజర్ జయలక్ష్మి తెలియజేశారు. బుధవారం పుల్లంపేటలోని అంగన్వాడి సెంటర్‌లో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ పుట్టిన బిడ్డకు తప్పనిసరిగా తల్లి పాలు ఇవ్వడం వలన వారికి అనేక ఉపయోగాలు ఉన్నాయని, ముర్రుపాలు బిడ్డకు ఎంతో ఆరోగ్యంతో పాటు ఆయుషుని కూడా పెంచుతాదని, ప్రతి తల్లి తన బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల బిడ్డతో పాటు తల్లికి కూడా మేలు జరుగుతుందని ఆమె తెలియజేశారు. తల్లి పాలలో ఉన్న అనేక రకాల విటమిన్లు బిడ్డ పెరుగుదలకు ఉపయోగప డుతుందని, కావున ప్రతి తల్లి తమ బిడ్డలకు తమకు వీలైనన్ని రోజులు తప్పనిసరిగా పాలు ఇవ్వాలని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు నాగ లత, వనజ కుమారి, శశి, విజయలక్ష్మి శ్రీలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలకు అంతా సిద్ధం



యర్రగుంట్ల మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు గురువారం మండలంలోని అన్ని పాఠశాలలో జరుగుతాయని మండల విద్యా శాఖ అధికారి శివప్రసాద్ తెలియజేశారు బుధవారం తన కార్యాలయంలో ఈ ఎన్నికల నిర్వహణపై మాట్లాడారు మండల పరిధిలోని 50 ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమి కోన్నత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ఎంసి ఎన్నికలు జరుగుతాయన్నారు. అందుకు సంబంధించి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎన్నికల పరిశీలకులుగా ఉంటారని తెలిపారు. ఇప్పటికే ఆయా పాఠశాలల ఓటర్ల జాబితాను అందుబాటులో ఉంచామన్నారు ఎన్నికలు పారదర్శకంగా సజావుగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు.

## వేముల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కంటి వెలుగు కార్యక్రమం



వేముల, మేజర్‌న్యూస్: వేముల మండల పరిధిలోని స్థానిక వేముల ప్రాథమిక వైద్య కేంద్రంలో సోమవారం ఉదయం "కంటి వెలుగు" కార్యక్రమాన్ని వేముల డాక్టర్ అఫ్రిన్ ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.అయితే అందుకు సంబంధించిన వివరాలను బుధవారం ఉదయం ఒక ప్రకటన ద్వారా డాక్టర్ అఫ్రీన్ తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ అఫ్రీన్ మాట్లాడుతూ పుష్పగిరి హాస్పిటల్ యజమాన్యం వారు ఈ క్యాంపును వేముల ప్రాథమిక హాస్పిటల్ నందు నిర్వహించడం జరిగిందని,ఇందులో మండల వ్యాప్తంగా 75 మంది కంటి పరీక్షలు చేయించుకొన్నారు అని అన్నారు,అందులో 35 మందికి కంటి ఆపరేషన్ కోసం రెఫర్ చేశాం అన్నారు.వారిలో కంటి ఆపరేషన్ కొరకు పుష్పగిరి హాస్పిటల్ కు 20 మందిని ఒక వెహికల్ ద్వారా పంపించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ రెడ్డమ్మ, హెచ్.ఈ లక్ష్మీ కళ్యా ణి, సూపర్వైజర్ విజయలక్ష్మి, శ్రీనివాసులు,ఎంపిహెచ్‌పి గోపాల్ నాయక్ మరియు హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల హర్షం

### ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి క్షరాభిషేకం



కడప మేజర్ న్యూస్: రాష్ట్ర రేషన్ డీలర్ల వ్యవస్థను పటిష్ఠం చేస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించడంతో కడప పట్టణంలోని డీలర్ అసోసియేషన్ హర్షం వ్యక్తం చేశారు రాష్ట్ర రేషన్ డీలర్ల యూనియన్ అధ్యక్షులు లీల మాధవరావు రాష్ట్ర డీలర్ల సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందిస్తూ రాష్ట్ర రేషన్ డీలర్ల కష్టాలను చంద్రబాబు నాయుడుకి తెలియజేసి గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎండియు వ్యవస్థ రేషన్ డీలర్లను నిర్వీరాం చేసేందుకు అని లీలా మాధవరావు, బిజెపి నాయకురాలు పురందరేశ్వరీ, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను, తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ను, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెళ్ల మనోహర్ ను లీలా మాధవరావు అనేకసార్లు కలిసి డీలర్ల వ్యవస్థను పటిష్టం చేయాలని లీలా మాధవరావు అనేక విజ్ఞప్తులు చేశారు. చంద్రబాబు నాయుడు స్పందించినందుకు కృతజ్ఞతగా లీల మాధవరావు ఆదేశాల మేరకు బుధవారం కడప తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరము కొత్తగా బాధ్యత స్వీకరించిన తాసిల్దార్ ఎంవీఎస్ నారాయణరెడ్డికి కడప మండల రేషన్ డీలర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు..

## వేముల మండలంలో ఎంపీడీవో బీరం శ్రీకాంత్ రెడ్డి ఆకస్మిక తనిఖీలు



వేముల మేజర్ న్యూస్: వేముల మండలం లో బుదవారం ఉదయం వేముల ఎంపిడిఓ బీరం శ్రీకాంత్ రెడ్డి పలు ప్రభుత్వ కార్యాలయాలను ఆకస్మిక తనిఖీలు చేసారు.మొదటగా వేముల మండలం వేముల లో ఉన్నటువంటి ఎస్సీ బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేశారు. వసతి గృహంలో ఉన్నటువంటి విద్యార్థుల సంఖ్యను అలాగే వారికి అందిస్తున్నటువంటి టిఫెన్, భోజనాన్ని వాటి విరరాలను ఆరా తీశారు.అంతే కాకుండా శిథిలావస్థలో ఉన్నటువంటి బాలుర వసతి గృహాన్ని పరిశీలించారు,దెబ్బతిన్న పై కప్పు, విద్యుత్ సదుపాయం అలాగే మరుగు దొడ్లు,వంట గది విద్యార్థుల స్టడీ హాల్లను పరిశీలించారు. బాలుర వసతిగృహం శిధిలావస్థలో ఉందని ప్రభుత్వం దృష్టికి తీసుకొని పోయి కొత్త వసతి గృహం వచ్చేందుకు సహకరిస్తాను అని అన్నారు.అంతే కాకుండా దెబ్బ తిన్న మరుగుదొడ్లు వాటర్ సదుపాయం వంటి అత్యవసర పనులను ఎంపీపీ నిధుల ద్వారా మరమత్తులు చేస్తాం అన్నారు.అనంతరం పెద్ద జుటూరు గ్రామం లో సచివాలయం ను సందర్శించారు. సచివాలయం సిబ్బంది సమయ పాలన పాటించాలన్నారు, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి విధులు నిర్వర్తించాలని, ప్రతిరోజు ఫేస్ యాప్ ద్వారా తప్పకుండా మూడు పూటలా అటెండెన్స్ వెయ్యాలన్నారు, సచివాలయం లో ప్రజల కోసం ఏర్పాటు చేసినటువంటి వెయిటింగ్ రూం ను శుభ్రంగా పెట్టుకోవాలని హెచ్చరించారు.అనంతరం పక్కనే ఉన్నటువంటి అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించారు.విద్యార్థుల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు.అంగన్వాడి కేంద్రం లో విద్యుత్ సదుపాయం లేకపోవడం తో వెంటనే అధికారులతో మాట్లాడి విద్యుత్ సదుపాయం ఏర్పాటు చేయాలని అన్నారు.అంతే కాకుండా విద్యార్థుల సౌకర్యార్థం ఎంపీపీ నిధులు ద్వారా విద్యుత్ కనెక్షన్ తో పాటు అంగన్వాడి కేంద్రంలో ఫ్యాన్లు ట్యూబ్ లైట్లు వాటర్ సదుపాయం అందిస్తాం అని అన్నారు.అక్కడే ఉన్న ఎంపీపీ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు.విద్యార్థులతో కాసేపు మాట్లాడి విద్య బోధనలు తెలుసుకున్నారు.విద్యార్థుల సంఖ్యను పెంచాలని సిబ్బంది కి సూచించారు.ఈ కార్యక్రమంలో మండల పి.ఆర్. ఏ ఈ అబ్దుల్లా ,ఇంజనీరింగ్ అసిస్టెంట్ శశి,ఎంపీపీ కుమారుడు చల్లా సునీల్ కుమార్,వేముల సర్పంచ్ నాగప్ప, పెద్ద జుటురు సర్పంచ్ నారాయణ స్వామి, సిబ్బంది ఉన్నారు.

## బద్వేలులో బి.పి మండల్ విగ్రహం ఏర్పాటు



బద్వేల్ మేజర్ న్యూస్ స్థానిక ఫూలే సర్కిల్ వద్ద "బి.పి మండల్ ఆశయ సాధన సమితి", బిసి భవన సాధన సమితి లో ఆధ్వర్యంలో "మండల్ డే" ని ఘనంగా నిర్వహించారు. మండల్ ఆశయ సాధన సమితి కన్వీనర్ కావేటిరమేష్ యాదవ్ ,బి.సి భవన సాధన సమితి బాలచెన్నయ్య లు మాట్లాడుతూ. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 46లో బీసీలను బలహీన వర్గాలుగా పేర్కొన్నది. వీరి అభ్యున్నతికోసం ఆర్టికల్ 340 ప్రకారం రాష్ట్రపతి ఉత్తర్వులతో ఒక కమిషన్‌ను నియమిం చి ఆ కమిషన్ ఇచ్చే సిఫార్సుల మేరకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవచ్చు.అంబేద్కర్ మహిళలకు సమాన హక్కు కల్పించే హిందూ కోడ్ బిల్లు, ఆర్టికల్ 340 ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు, ఇతర చర్యలు తీసుకోవడం కోసం బీసీ కమిషన్‌ను నియమించడంలో ప్రభుత్వ అలసత్వానికి నిరసనగా న్యాయశాఖ మంత్రిత్వానికి రాజీనామా చేశాడు. 1950 లో దేశవ్యాప్త బీసీల హక్కుల కోసం పోరాటం మొదలుపెట్టి అంబేద్కర్‌ను సమావేశాలకు ఆహ్వానించారు. ఓబీసీల ఉద్యమం దేశమంతా విస్తరించే అవకాశం ఉందని గ్రహించి న నెహ్రూ ఆర్టికల్ 340ప్రకారం బీసీల స్థితిగతుల గురించి పరిశోధించి వారి పరిస్థితులను మెరుగుపరిచేందుకు సూచనలు ఇచ్చేందుకు 1953 జనవరిలో కాకా కాలేల్కర్ కమిషన్‌ను నియమించింది. ఈ కమిషన్ 1955 మార్చిలో తన నివేదికను సమర్పించింది. 2,399 వెనుకబడిన కులాలుగా, 837 అత్యంత వెనుకబడిన కులాలుగా గుర్తించి వారి సంక్షే మం కోసం తీసుకోవాల్సిన చర్యలను సూచించింది.అయినా దాన్ని అమలుపర్చకుండా అటకెక్కించిచారు. 1977లో జనతా పార్టీ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో తాము అధికారంలోకి వస్తే కాలేల్కర్ కమిషన్ నివేదికను అమలుచేస్తామని ప్రకటించింది. ఎన్నికల్లో గెలిచిన జనతా పార్టీ కాలేల్కర్ నివేదిక చాలారోజుల కిందటిది కాబట్టి కొత్త కమిషన్‌ను నియమించి ఆ కమిషన్ ఇచ్చే నివేదికను బట్టి తగు చర్యలు తీసుకుంటామని ప్రధాని మొరార్జీ దేశాయ్ పార్లమెంట్‌లో 1978, డిసెంబర్ 20న ప్రకటన చేశారు. అప్పటి బీహార్‌కు చెందిన పార్లమెంట్ సభ్యుడు "బీపీ మండల్ యాదవ్" ఛైర్మన్‌గా మరో నలుగురు సభ్యులు, సెక్రెటరీతో రెండవ బీసీ కమిషన్ ఏర్పాటు జరిగింది. ఇదే బీపీ మండల్ కమిషన్. సాంఘికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల గురించి ఆర్టికల్15 (4), 16(4)లపై నిర్ణయం తీసుకునేందుకు 11 సూచికలతో దేశ జనాభాలో 52 శాతం ఉన్న 3,743 బీసీ కులాల సమగ్రాభివృద్ధికి 40 సూచనలు చేసింది. అన్ని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో, ప్రభు త్వ ఉన్నత విద్యా సంస్థలల్లో పాటు జాతీయ బ్యాంకుల్లో, ప్రభుత్వరంగ సంస్థల్లో, ప్రభుత్వ ఆర్థిక సహాయం పొందుతున్న సంస్థల్లో కూడా 27 శాతం రిజర్వేషన్లు కల్పించాలనేది ముఖ్యమైన సిఫార్సు. అప్పటికే ఎస్సీ, ఎస్టీలు పొందుతున్న రిజర్వేషన్ల కోటా 22.5శాతం ఉన్నందున మొత్తం లో రిజర్వేషన్ల కోటా 50 శాతానికి దాటకూడదనే తీర్పుకు లోబడి మండల్ కమిషన్ ఈ సూచన చేసింది.ఐతే మండల్ కమిషన్ తన నివేదికను 1980 డిసెంబర్ 31న సమర్పించే నాటికి జనతా ప్రభుత్వం పడిపోయి కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో "మండల్ కమిషన్ నివేదిక మూలన పడింది". మండల్ కమిషన్ నివేదికను అమలుపర్చాలని దేశవ్యాప్తంగా బీసీలంతా కలిసి ఒక సంస్థను స్థాపించుకున్నారు. 1981, సెప్టెంబర్ 11న నేషనల్ యూనియన్ ఆఫ్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ అనే సంస్థను బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాకూర్ (నాయి బ్రాహ్మణ) ప్రారంభించారు. చౌదరి బ్రహ్మప్రకాశ్ యాదవ్ దీనికి అధ్యక్షుడు. ఈ సంస్థ 110 మంది పార్లమెంట్ సభ్యుల సంతకాల తో కూడిన మెమోరాండాన్ని ప్రధాని ఇందిరాగాంధీకి సమర్పించి మండల్ కమిషన్ నివేదికను వెంటనే అమలుపరుచాలని డిమాండ్ చేశారు. 1982లో 5లక్షల మంది సంతకాలతో రాష్ట్రపతి జ్ఞాని జైల్‌సింగ్‌కు మండల్ కమిషన్ అమలు జరిగేలా చూడమని విజ్ఞప్తి చేశారు. ఆ తర్వాత నేషనల్ ఫ్రంట్ కూటమి మండల్ కమిషన్ నివేదికను అమలుచేస్తామని తన మ్యానిఫెస్టోలో పెట్టింది. నేషనల్ ఫ్రంట్ ఏర్పడిన 1988 నుంచి బీఎస్పీ మండల్ కమిషన్ అమలుకోసం ఉద్యమించింది. ప్రధాని వీపీ సింగ్, దేవీలాల్ మధ్య ఏర్పడిన విభేదాల వల్ల కేంద్ర మంత్రివర్గం నుంచి బయటకి వచ్చి కాన్షీరామ్‌తో చేతులు కలిపి 1990 ఆగస్టు 9న ఢిల్లీలో మండల్ కమిషన్ నివేదిక అమలు, రైతుల సమస్యలపై ప్రధాన డిమాండ్లుగా పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించతలపెట్టారు. బిసి గురు మూర్తి,తంగా బాలరాజు యాదవ్ లుమాట్లాబడుతూ ఈ ర్యాలీని దృష్టిలో పెట్టుకొని రెండ్రోజుల ముందే అంటే 1990, ఆగస్టు 7న వీపీసింగ్ ప్రభుత్వం మండల్ కమిషన్ చేసిన 40 సూచనల్లో ఒక సూచనను పాక్షికంగా అమలు చేస్తూ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో బీసీలకు 27 శాతం రిజర్వేషన్ల అమలును ప్రకటించింది. ఈ ప్రకటన చేస్తే తమ ప్రభుత్వాన్ని కూలదోస్తామని అప్పటికే తన మద్దతుదారులుగా ఉన్న ప్రధా న జాతీయపార్టీలు హెచ్చరించినప్పటికీ వీపీ సింగ్ దేశ చరిత్ర లో ఒక గొప్ప కీలక ప్రకటనకు ఆద్యులు అయ్యారు.ఆ ప్రకటనను నిశ్శ బ్ద విప్లవంగా వీపీ సింగ్ పేర్కొన్నాడు. ఈ సంఘటన గురించి చెప్పుతూ కేసీ యాదవ్ తన ఇండియాస్ అన్ ఈక్వల్ సిటిజెన్స్ అనే పుస్తకంలో ఇలా రాసారు....భారతదేశానికి స్వాతంత్ర్య ప్రకటన జరిగిన 1947, ఆగస్టు 15, భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన 1950, జనవరి 26 వంటి గొప్ప సంఘటనల తర్వాత భారత దేశ చరిత్రలో చోటు చేసుకున్న మూడవ అతి గొప్ప సంఘటన ఇది. కానీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ప్రధాన పార్టీల అనుబంధ విద్యార్థి సంఘాలు మెరిట్ పేరిట ఉద్యమం లేవదీశాయి. ఈ నేపథ్యంలోంచే 1990 నవంబర్ 7న వీపీ సింగ్ ప్రభుత్వం పడిపోయింది. రిజర్వేషన్ వ్యతిరేక వర్గాలు వీపీ సింగ్ ప్రభుత్వ ప్రకటనపై సుప్రీంకోర్టుకు వెళ్లి స్టే తెచ్చారు. చివరికి సుప్రీంకోర్టు బీసీలకు క్రీమీలేయర్ నిభంధనలు పెట్టి ఇచ్చిన తీర్పుతో 43 ఏండ్ల తర్వాత 1993 నుంచి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో 27 శాతం రిజర్వేషన్లుఅమలవుతున్నాయి. లి1990 ఆగస్టు 7న జరిగిన చారిత్రక ప్రకటన గుర్తుగా ఈ దేశ బీసీలు మండల్ కమిషన్ నివేదించిన మిగతా 39 సిఫార్సుల అమలు కోసం డిమాండ్ చేస్తూ "ఏటా ఆగస్టు 7ను మండల్ డే" (బీసీల రాజ్యాంగపరమైన హక్కుల సాధన దినం)గా జరుపుకుంటున్నారు. కార్యక్రమంలో ఉంటా.నరసింహులు, రమణయ్య,రామసుబ్బయ్య,ఎం.బి.కె సాగర్, కత్తి బ్రహ్మయ్య,రామయ్య, మల్లికార్జున, మధుతదితరులు పాల్గొన్నారు.